10/7/56

Reg No 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

నంపుటి 9 : సంచిక 181
పేజీలు 4 : వెల 0-1-0
హైదరాబాద్ : మంగళవారం
10-7-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

100349

నీరు దొరకకుండా చేసిన నాగవిప్లవ కారులు

షిల్లాంగ్, జూలై 9: నాగవిప్లవ కారులను హతమార్చినప్పిమ్మట కోహిమా, మోకోచుంగ్ జిల్లాంతాలలో కాంతినలకొని నాగవిప్లవ కారులు కావించిన ఘోరకృత్యాలు బయల్పడుతున్నాయి. తమను బలపరచని గ్రామాలలో ప్రజలకు నీరు దొరకకుండా చేసి నాగవిప్లవ కారులు ఒక నోట దాహంతో ఇరువురు పసిపాపల మృతికి కారకులయ్యారు. ఎవరైన స్త్రీలు నీళ్ళు తేబోతే వారిని హింసించి చేతులు విరిచి కట్టి వంచించేవారట.

కొత్తమేయర్లు: సికింద్రాబాద్‌కు శ్రీమలానీ, హైదరాబాద్‌కు శ్రీకిషన్‌లాల్

ప్రజా సౌకర్యాలపట్ల శ్రద్ధాభక్తులతో నిజాయితీతో కొత్తకార్పొరేషన్లు పనిచేయాలని దీక్షా సంకల్పం

డిప్యూటీమేయర్‌గా శ్రీశిర్నాం సత్యనారాయణ ఎన్నిక

సికింద్రాబాద్, జూలై 9

నేటి ఉదయం జరిగిన సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో శ్రీ ముకుందదాస్ మోహన్‌లాల్ మలానీ ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకోబడినారు. డిప్యూటి మేయర్‌గా శ్రీశిర్నాం సత్యనారాయణగుప్త ఎన్నికయినారు.

స్థానిక స్వపరిపాలనా మంత్రి గోపాల్‌రావు ఎక్బోటే నూతన మేయర్‌ను పుష్పమాలాలంకృతుని చేసి మేయరల్ దుస్తులు తొడిగి అధికారస్థానంలో కూర్చోనబెట్టారు.

శిర్నాం సత్యనారాయణ గుప్త మలానీ పేరును ప్రతిపాదించగా సర్దార్ సింగ్ బలపరచారు.

డిప్యూటి మేయర్‌గా శిర్నాం సత్యనారాయణ గుప్త ఎన్నుకోబడినారు.

కార్పొరేషన్ సభ్యుల పక్షాన బి. జగన్నాథం నూతన మేయర్‌ను అభినందించారు. పూర్వ మేయర్ జి- సాంబయ్య తాము అధికారములో కొద్దికాలమే ఉన్నప్పటికీ చేసిన సేవను ప్రశంసించారు-

మునిసిపల్ కమీషనర్ ధర్మరాజ్ మాథూర్ కొత్తమేయర్‌ను అభినందిస్తూ మాట్లాడారు. కార్పొరేషన్ ఇంతవరకు చేసినపనిని వివరించారు-

ప్రారంభంలో శ్రీ జి- సాంబయ్య, కొత్తమేయర్‌కు సభ్యులకు అభినందనల తెలిపారు- కార్పొరేషన్ చేసినపనిని వివరించారు, మునిసిపాలిటీ పరిపాలన కార్యకలాపాలు నిర్వహణలో ప్రజలకు సన్నిహిత సంబంధం ఉండాలని వారు ఎక్కువ ఆసక్తి చూపించాలన్న విషయ ప్రాధాన్యత ఇటీవలి మునిసిపల్ ఎన్నికలలో బాగా గుర్తింపబడినదని నేడు మునిసిపాలిటీనిగూర్చి దాని పరిపాలనా విషయాలగూర్చి అంతా ఎరుగనుదురని నేడు ప్రజలు మునిసిపాలిటీ వ్యవహారాలనన్నింటిని బాగా ఎరిగే సంచరిస్తున్నారుగాని అజ్ఞానులుగా లేరని నుడివారు- కార్పొరేషన్ దాని అన్ని కార్యక్రమాలను బీదప్రజలు క్రింది తరగతి వారు ఎక్కువ సౌకర్యాల పొందాలనే ధ్యేయంతోనే సిద్ధం చేస్తున్నది, అమలు పరుస్తున్నది- తక్కువ ఆదాయంగలవారికి గృహవసతి కల్పించే స్కీములు సరళమైన చార్జీలతో నిర్వహింపబడే దవాఖానాల స్థాపన, మురుగునీళ్లాల బాగుచేయడం, మున్నగు అంశాల మీరు ప్రస్తావించారు- పబ్లిక్ హెల్త్ కమిషనర్ కార్పొరేషన్ కృషిచేస్తున్నా దాని ఉద్యోగుల పొక్కులు వారి ప్రయోజనాలగూర్చి మరచిపోలేదు- ఇంకా ముందు చేయవలసిన పనుల పేర్కొంటూ మునిసిపల్ కార్యాలయాల అన్నింటిని పెట్టుటకు మున్ముందు ఒక బిల్డింగు కావాలని అన్నారు- "ఒక పెనుహోలుగూడా కావాలి- సూకర్ గార్డెన్స్ పని గూడా ఇంకా మిగిలి ఉన్నది- ఆంధ్రరాష్ట్రంతో తెలంగాణా ప్రాంతం కలసి నూతన రాష్ట్రం ఏర్పడి హైదరాబాద్ నగరం విశాలాంధ్ర రాజధాని అయిన సికింద్రాబాద్ మునిసిపాలిటీ బాధ్యతలు పెరగగలవు-" అని నుడివారు శ్రీ సాంబయ్య-

ఎన్నికతర్వాత మలానీ మేయర్ స్థానాన్ని ఆక్రమించారు- తమను ప్రసంగంలో మేయర్‌గా తమను ఎన్నుకొని విశేష గౌరవాన్ని చూపినందుకు కార్పొరేటర్‌లకు కృతజ్ఞతల తెలిపారు- పూర్వపు మేయర్లు నిర్వహించిన పనిని ప్రశంసిస్తూ తాము ఎంతగా పాటుబడినప్పటికీ పరిభుత్వపు తోడ్పాటులేనిది ఎక్కువ చేయలేకపోతామని అన్నారు- ప్రభుత్వం గ్రాంటులు ఇచ్చి తోడ్పడాలని సూచించారు- మునిసిపాలిటీని సమర్థవంతంగా నిర్వహించుటకు మంచి ఉద్యోగ బృందం ఉండాలని కమీషనర్ మాథూర్ లాంటి వారు ఉండటంవల్ల తమపనులు సుకరం కాగలవని భావించారు:

కొత్త మేయర్ ఇంకా ఇలా తెలిపారు.

గత శతాబ్దంనుండి పౌర వ్యవహారాలలో నా కుటుంబానికి సంబంధం కలదు- ఈ నగరంలోని దవాఖానాలు శిశుసంక్షేమ కేంద్రాలు పాఠశాలలు మున్నగువానికి నా పూర్వీకులు సహాయం చేసిఉన్నారు- నాకు భగవానుడు ప్రజా సేవ చేయుటకై అట్టిశక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను- నిష్పక్షపాతంగా విధుల నిర్వహించడానికి నేను ప్రయత్నించగలను. నాకు తోటి కౌన్సిలర్‌లు వారి సహాయాన్ని ఇవ్వాలని కోరుతున్నాను-"

శిర్నాం సత్యనారాయణగుప్త పేరును ఎ- నారాయణస్వామి ప్రతిపాదించగా ఎన్- రామచంద్రయ్య బలపరచారు-

కె-ఆర్- అలయ్య పి-ఎస్-పి- మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంనుండి ఒకరిని డిప్యూటీ మేయర్ స్థానానికి తీసుకొని ఉత్తమ సాంప్రదాయాన్ని ఏర్పరుస్తే బాగుండేదని అన్నారు కార్పొరేషన్ వ్యవహారాలు సవ్యంగా ఉండగలవని అన్నారు- ఇకను బి- మల్లికార్జునరావు (స్వతంత్ర) పేరును ప్రతిపాదించగా శ్రీ స్వామి (పి-ఎస్-పి-) బలపరచారు-

శ్రీ సత్యనారాయణ గుప్తకు 19 ఓట్లు రాగా మల్లికార్జునరావుకు నాలుగు ఓట్లు వచ్చాయి-

మేయర్ శ్రీ మలానీ

డిప్యూటీ మేయర్ శ్రీ శిర్నాం సత్యనారాయణ

బెల్లావిస్తారాజభవన్ కాదట

బహుశా పామంజిల్, హిల్‌ఫోర్టు, గ్రీన్‌లాండ్స్ నుండి ఒకటి ఎన్నిక

హైదరాబాదు, జూలై 9

కొత్త రాజభవన్‌గా ఏ ప్రాసాదాన్ని నిర్ణయించాలన్న విషయంపై ఆంధ్ర గవర్నర్ శ్రీ త్రివేదీ యీ రాత్రి ముఖ్యమంత్రి రామకృష్ణరావు, చీఫ్ సెక్రటరీ పి-వి-ఆర్ రావు, ఇంజనీర్లతో చర్చలు జరిపారు. ఆయన ఈ రాత్రి కర్నూలు వెళ్ళిపోయారు.

'బెల్లావిస్తా' ప్రాసాదం రాజభవన్‌గా అనువు కాదట. అందువల్ల ఇప్పుడు రాజభవన్ కాదగినవి పామంజిల్, హిల్‌ఫోర్టు, గ్రీన్‌లాండ్స్ అని తెలుస్తున్నది. ఈమూటినుండి ఎన్నిక జరగాలి.

(యు-పి-ఐ)

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ పక్షం రోజుల హైదరాబాద్ యాత్ర అనంతరం 9వ తేదీన స్పెషల్ రైలులో న్యూఢిల్లీకి బయలుదేరినప్పుడు సికింద్రాబాద్ స్టేషన్‌లో తీసిన ఫొటో. —ఫొటో: 'హనగ్రాఫ్'

డిప్యూటీమేయర్‌గా డా॥అక్తర్ అహ్మద్ ఎన్నిక

హయిద్రాబాదు, జూలై 9

ఈవేళ హయిద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్‌గా శ్రీ బి. కిషన్‌లాల్, డిప్యూటీ మేయర్‌గా శ్రీ అక్తర్ అహ్మద్‌లు ఎన్నికయ్యారు.

యు. సి. సి. నిలబెట్టిన అభ్యర్థి శ్రీ మరగ చంద్రశేఖరికి 13ఓట్లు వచ్చాయి. శ్రీ కిషన్‌లాల్ 50ఓట్లువచ్చాయి. ఒక కార్పొరేటర్ హాజరుకాలేదు, ఇరువురు ఓట్లువేయలేదు.

శ్రీ కిషన్‌లాల్ పేరును మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ మక్బూల్ అహ్మద్‌ఖాన్ ప్రతిపాదించగా శ్రీ యాదగిరిరావు బలపరచారు. డిప్యూటీ మేయర్ పదవికి పోటీచేసిన నయ్యద్ అహ్మద్‌ను ఓడించి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ డా॥ అక్తర్ అహ్మద్ ఎన్నికయ్యారు.

ఈవేళ కొత్త కార్పొరేషన్‌ను స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ ఎక్బోటే ప్రారంభించారు. నూతన మేయర్‌కు ఆయన మేయర్ దుస్తులు తొడిగి గద్దెనెక్కించారు.

కార్పొరేషన్ కమిషనర్ శ్రీ ఎన్. దుర్గయ్య గతంలో కార్పొరేషన్ జరిపిన ప్రజా సేవా కృషిని వివరించారు. కార్పొరేటర్ల శ్రద్ధాసక్తుల వల్ల పన్నులు పెంచకుండానే కార్పొరేషన్ ఆదాయం అధికమై పరిపాలనా వ్యవహారాలు సక్రమంగా సాగాయనీ కార్పొరేషన్ ఏర్పడినప్పటికి వరకు ప్రజాసౌకర్యాలకు 10 లక్షలే వినియోగింపగలిగివుండగా గత 5 సంవత్సరాలలో 50 లక్షలు వినియోగమయ్యాయనీ ఆయన అన్నారు- ఇందువల్లనే పెనుగటి అప్పులను త్రోసివేసి ప్రభుత్వం కార్పొరేషన్ బడ్జెటును ఆమోదించడానికి అనుమతించిందనీ డ్రైయినేజి శాఖను కార్పొరేషన్ చేతులలోనే ఉంది ఇన్నవలసిఉన్న పన్నుల భాగంలోని అధికమొత్తాన్ని ఇచ్చివేసిందనీ ఆయన తెలిపారు- ప్రశాంతంగా ప్రజలనడుమ్ముతో జరిగిన ఎన్నికలలో గెలిచివచ్చిన కార్పొరేటర్ల నాభ్వానిస్తూ ఆయన సివిక్ ఎన్నికలలో తోడ్పడిన ప్రభుత్వశాఖలకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు- కార్పొరేషన్ చరిత్రలో నూతనాధ్యాయం తెలిసిందని శ్రీ దుర్గయ్య పేర్కొన్నారు-

కొత్త కార్పొరేటర్లు నేటినుండి తమ తమ నియోజకవర్గాల ప్రజల సమస్యలు శ్రీ వి. రంగారెడ్డి, జె. పి- నరసింగరావు, పండిత నరేంద్రజీ, డి-డి- ఇటాలియా మున్నగు ప్రముఖులకు పరిచయం చేయబడ్డారు-

మేయర్ పదవినుండి విరమించిన శ్రీ మహబూబ్‌ఖాన్ కొత్తగా ఎన్నికైనవారిని కార్పొరేటర్లను అభినందిస్తూ నిజాయితీగా చేయవలసిందనీ ప్రభుత్వము మున్సిపల్ పరిపాలనా వ్యవస్థ ఎల్లప్పుడూ కార్పొరేటర్లతో సహకరిస్తూనేఉన్నాయనీ అన్నారు-

కొత్త మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ కృతజ్ఞతలు అందజేసుచు సౌకర్యాల కల్పనకు కృషిచేస్తారని ఆశించారు.

మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మక్బూల్ అహ్మద్‌ఖాన్, మున్సిపల్ యు-పి-సి పార్టీ నాయకుడు మనోహరరాజ్ సక్సేనాలు కొత్త మేయర్ డిప్యూటీ మేయర్లను అభినందించారు. తర్వాత అల్పాహారవిందు జరిగింది.

స్థాయీసంఘం ఎన్నిక

కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ప్రథమ సమావేశం యీసాయింత్రి మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ అధ్యక్షతన జరిగింది. డిప్యూటీ మేయర్‌గా డా॥ అక్తర్ అహ్మద్ 28 ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. ప్రత్యర్థి నయ్యద్ అహ్మద్‌కు 13 ఓట్లు వచ్చాయి. ఒకరు హాజరు కాలేదు, 11 మంది తటస్థంగా ఉన్నారు. శ్రీ కాబర్ బేగ్ అక్తర్ అహ్మద్ పేరు సూచించగా శంకరలాల్ బలపరచారు. తర్వాత ఎన్నికైన స్థాయీ సంఘంలో యీ దిగువవారు ఉన్నారు:

మహ్మద్ అజముద్దీన్, శ. లక్ష్మీనారాయణ, రామారావు ధోత్రే, కల్వ సూర్యనారాయణ, పోకర్ మల్ గుప్త, కాబర్ బేగ్, బి యాదయ్య మహేందర్‌జీ, జి-ఎం ఖాన్‌లోదీ, బన్సీలాల్, ఎం ఎ రషీద్, డి-ఎస్ బాబూరావు. (ఎ-ఎన్-ఎస్)

ఈ పరిస్థితులలో అమెరికా జోక్యం చేసుకోదు

ఉభయదేశాలమధ్య పరిష్కారం కాకుంటే కాశ్మీర్ సమస్యను యూనోయే తేల్చాలి

అమెరికా ఉపాధ్యక్షుని వివరణ

కరాచీ, జూలై 9

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇండియా పాకిస్థాన్‌ల మధ్య అమెరికా యీ పరిస్థితుల్లో జోక్యం కల్పించుకోవాలని అనుకోడంలేదు. ఉభయదేశాల సమాలోచనల ద్వారా యీ సమస్య పరిష్కారం కాకుంటే యూనోయే కచ్చితమైన చర్యలు తీసుకోవాలని అమెరికా అభిప్రాయపడుతున్నదని నేడు అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ వెల్లడించాడు.

ఉభయ దేశాలమధ్య కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలనే అమెరికా ఆశిస్తున్నదని కూడా ఆయన అన్నాడు-

నేడు లండన్‌లో కూడా పాక్ ప్రధానిమహ్మదలీ బ్రిటిషువిదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్‌ను కలిసి కొని ప్రధానంగా కాశ్మీర్ సమస్యను చర్చించినట్లు తెలియవచ్చింది-

నిక్సన్ ఈఉదయం కరాచీవర్తనాలుగుగంటల సుకాంపిమ్మట టర్కీకి ప్రయాణమైవెళ్ళాడు. ఈవ్యవధిలోనే ఆతడు అనేక విషయాలపై ప్రెసిడెంట్ మీర్జాతో సమాలోచించాడు. రష్యా, చైనాల ఇటీవలి రాజకీయ విధానం మార్పులు, పాకిస్థానుకు అమెరికా ఆర్థిక సహాయం, సైనిక కార్యక్రమం మున్నగు అంశాలన్నీ చర్చకువచ్చాయి.

తన ప్రసంగంపై ప్రధాని నెహ్రూ కావించిన విమర్శను ప్రస్తావించి నిక్సన్ స్వతంత్ర దేశాలమధ్య అభిప్రాయభేదాలుండడం సహజమేనని అన్నారు.

సోవియట్ సహాయాన్ని గూర్చి

కమ్యూనిస్టు దేశాలనుండి ఆర్థిక సహాయం పొందుతున్న దేశాలు కంఠానికి ఉరితెచ్చుకుంటున్నట్లేనని రిపబ్లిక్ నిక్సన్ అభిప్రాయపడ్డాడు. కమ్యూనిస్టుసహాయం పొందడమంటే ఆ దేశాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సైనికంగా ఉపగ్రహ దేశాలు కావడమేనని ఆతడు విలేఖరులతో ముచ్చటిస్తూఅన్నాడు. సోవియట్ నాయకుల కొత్తఎత్తుగడలను జాగ్రత్తగా అమెరికా పరిశీలిస్తున్నదట. వారి ఎత్తుగడలలో మార్పేమీ గోచరించలేదట కూడా.

కమ్యూనిస్టు దేశాలనుండి సహాయంపొందిన దేశాలకుకూడా అమెరికా సహాయం కావిస్తుందా అన్న ప్రశ్నకాతడు అమెరికా సహాయానికి పరిమితులేమీ లేవనీ అవసరాన్ని బట్టే సహాయము జరుపుతామనీ అన్నాడు. అమెరికా సహాయం పొందేరాజ్యాలు ఆర్థికంగా బలపడి కమ్యూనిస్టు ఉపగ్రహ రాజ్యాలుకాగల ప్రమాదంనుండితప్పుకోగలవట.

యునోలో చైనా ప్రవేశం నైతికంగా కూడనిదీ, ప్రమాదకారికనుక యిప్పటికీ అమెరికా అందుకు వ్యతిరేకించగలదని నిక్సన్ అన్నాడు మరోప్రశ్న కాతడు జవాబిస్తూ ఎన్నడూ అమెరికా విదేశాన్ని కొల్లగొడడం జరుగలేదన్నాడు. ఈ మాట ఆతడు ఫిలిప్పీన్స్ విషయంలో కమ్యూనిస్టు ఆరోపణను ఖండిస్తూఅన్నాడు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటి

కార్యదర్శిగా శ్రీ చంద్రరాజేశ్వరరావు ఎన్నిక

హైదరాబాద్, జూలై 9

నేడిక్కడ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ శ్రీ చంద్రరాజేశ్వరరావును కార్యదర్శిగా ఎన్నుకొంది.

కమిటీకి ఎన్నికైనఇతర 12మందిపేర్లివి శ్రీయుతులు: పి. సుందరయ్య, ఎం. బసవపున్నయ్య, ఎం. చంద్రశేఖరరావు, బి. ఎల్లారెడ్డి, కుడ్డుం మొహియుద్దీన్, టి. నత్యనారాయణ, బి. వి. కృష్ణారావు, రావి నారాయణరెడ్డి, డి. వెంకటేశ్వరరావు, కె ఎల్. నరసింహం, టి. నాగిరెడ్డి, ఎం. హనుమంతరావు.

మెదక్‌లో 'థ్రీ-యూ' కోర్సు

మెదక్, జూలై 9

పిడ్డీపటేలు బీ యూనివర్సిటీ కోర్సు తరగతులలో ప్రవేశానికి ఈ నెల 10 వ తేదీనుండి 18 తేదీ వరకు దరఖాస్తు పత్రములు స్వీకరించబడును.

ఈసంవత్సరం దిగువఉదాహరింపబడిన గ్రూపులతో కాలేజీకోర్సులు ప్రారంభించబడును.

1. చరిత్ర-ఆర్థికశాస్త్రం 2. పౌరనీతి ఆర్థికశాస్త్రం 3. గణితశాస్త్రం-తర్కశాస్త్రం 4. గణితశాస్త్రం-ఆర్థికశాస్త్రం తెలుగు, హిందీ, ప్రాంతీయ భాషల బోధనకూడ జరుగగలదు.

బుద్ధిజీవులకూ శ్రమికులకూ మధ్య గల కృత్రిమఖాతం పూడ్చివేతకు సాధనం

బహుళార్థసాధక పాఠశాలలేనని డా॥ శ్రీ మాలి వివరణ

హైదరాబాద్, జూలై 9

"దేశంలో మనం తలపెట్టిన నవసమాజ నిర్మాణానికి అవసరమైన పాఠశాలలుగా బహుళార్థ సాధక పాఠశాలలను ప్రభుత్వం ఏర్పరుస్తున్నది. ఇప్పటికి 400 బహుళార్థ సాధక పాఠశాలలు స్థాపింపబడ్డాయి, ద్వితీయప్రణాళికాంతానికి వాటి సంఖ్య ద్విగుణీకృతం కాగలదు" అని కేంద్ర డిప్యూటీ విద్యామంత్రి డా॥ కె.ఎల్. శ్రీమాలి నేడన్నారు.

వివేకవర్ధని విద్యానమితికిచెందిన బహుళార్థసాధక ఉన్నత పాఠశాలా భవనానికి శ్రీ మాలి యీ సాయింత్రం శంకుస్థాపనోత్సవం జరిపినప్పుడు ప్రసంగిస్తూ బుద్ధిజీవులకు, శ్రామికులకుమధ్య ఏర్పాటైన కృత్రిమఖాతాన్ని యీ బహుళార్థ సాధక పాఠశాలలు పూడ్చివేయగలవన్నారు. ఈ రకం పాఠశాలలవల్ల విద్యాడిగ్రీలకు సంబంధించిన విద్యార్థులూ తయారవుతారు, వృత్తివిద్య సాంకేతికవిద్యా శ్రద్ధగలిగినవారూ తయారవుతారు; ఇందువల్ల యూనివర్సిటీలకు విద్యార్థుల రద్దీతగ్గుతుంది; ద్వితీయ ప్రణాళిక కాలంలో అవసరమయ్యే వికేంద్రీకృత పరిశ్రమలన్నింటికీ సాంకేతిక నిపుణులూ లభిస్తారు అని శ్రీ శ్రీమాలి వివరించారు.

దేశంలో విద్యాభివృద్ధికి ప్రయిటేటు పద్ధతులపూనిక అత్యావసరమని శ్రీ మాలి పేర్కొన్నారు. ప్రభుత్వంవద్ద సిద్ధంగాఉండే ధనంపరిమితమైనది కాబట్టి ద్వితీయ ప్రణాళికలో విద్యకొరకు కేటాయించవలసిన 1000 కోట్లు 320 కోట్లకు తగ్గింపబడ్డాయనీ ప్రసంగంలో తమస్థాయిని భారతీయులు నిలుపడానికి అవసరమైన విద్యావిజ్ఞానాలు కల్పించాలంటే వేగంగా కృషిజరగాలనీ యిందుకు ప్రయివేటు పెట్టుబడులు అత్యావసరమనీ శ్రీ మాలి తెలిపారు.

డా॥ మాలి నేడు వి-వి సొసైటీ స్వర్ణోత్సవ హుండీల అమ్మకానికి కూడా శ్రీకారంభోత్సవం జరిపి వి. వి. అసెంబ్లీ హాలుకు శంకుస్థాపన చేశారు.

సొసైటీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్-వి నాయక్ సొసైటీ చేస్తున్నకృషిని వివరించారు. వి. వి. విద్యానమితి నూనవరించే డెంట్ ఎం-పి- షాహ్ పాఠశాలలని ప్రకారాన్ని నభికులకు ఎరుక పరిచారు.

(శాల్గవ పేజీ చూడుడు)

పాకిస్థాన్‌కు కొత్త పార్టీ

సాధనకై మహ్మదలీ దేశ పర్యటన

కరాచీ, జూలై 9

పాక్ ప్రధాని మహ్మదలీ లండన్‌నుండి తిరిగి వచ్చిన తర్వాత ఒక కొత్త రాజకీయపక్ష నిర్మాణానికై

(నాలుగవపేజీ చూడుడు)

పత్తిపంట విస్తీర్ణం తగ్గి ఉత్పత్తి

పరిశ్రమల లక్ష్యాల అధిగమనం

న్యూఢిల్లీ, జూలై 9

పత్తిపంట విస్తీర్ణం ఉత్పత్తులకు సంబంధించి ప్రభుత్వ పరిశ్రమిక నిర్ణయించిన లక్ష్యాలు 1956 ఆగస్టులో అంతమైన సంవత్సరంలో అధిగమించబడ్డాయని భారత కేంద్ర పరిశ్రమల సంఘపు వార్షిక నివేదికలో పేర్కొనబడింది.

1954-55వ సంవత్సరంలో ఒక కోటి 83 లక్షల ఎకరాలలో పత్తి పంట వేయబడిందనీ అంతకు పూర్వపు సంవత్సరంలో పత్తిపంట విస్తీర్ణం ఒక కోటి 72 లక్షల ఎకరాలు మాత్రమేనని ఆ నివేదికలో ఉంది. 1955-56వ సంవత్సరం నాటికి పత్తి పంట విస్తీర్ణం ఒక కోటి 80 లక్షల ఎకరాలకు పెరగాలని ప్రణాళిక లక్ష్యించగా 1954-55లోనే ఆ లక్ష్యం అధిగమించబడింది. అధికారిక అంచనాల ప్రకారం సమీక్షా కాలంలో 42 లక్షల 68 వేల బేళ్ళ పత్తి ఉత్పత్తి చేయబడింది. అంతకు పూర్వ సంవత్సరంలో 39 లక్షల 65 వేల బేళ్ళ పత్తి మాత్రమే ఉత్పత్తి అయింది. 1955-56వ సంవత్సరాంతానికి 42 లక్షల 27 వేల బేళ్ళ పత్తి ఉత్పత్తి కావాలని ప్రణాళిక లక్ష్యం. అయితే 1954-55 లోనే అంటే ఒక సంవత్సరం ముందుగానే ఆ లక్ష్యం అధిగమించబడింది-

ద్వితీయపంచవర్ష ప్రణాళికాంతానికి అంటే 1960-61వ సంవత్సరానికి పత్తి ఉత్పత్తి 55 లక్షల 66 వేల బేళ్లకు పెరగాలని ద్వితీయ ప్రణాళిక లక్ష్యం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన పథకాల నియమాలకు 60 లక్షల రూపాయలు కేటాయించబడింది-

రెక్కలు లేని విమానాలు

అమెరికా ప్రయత్నాలు

వాషింగ్టన్, జూలై 9

పైకి ఎగరడానికి ముందుకు పరుగెత్తడానికి 'జెట్' శక్తితో పనిచేసే విమానాలు ముందుముందు ఉపయోగంలోకి రావచ్చును. 'న్యూయార్క్ టైమ్స్' ఈ మాదిరి అనుకరణం ఆయిన [illegible] చేసే విషయమై వ్యవస్థాపకులు నడుస్తున్నాయి. డిజైనులు తయారు చేయబడుతున్నాయి [illegible] వంటి వాటిలో ఎయిరోడైనమిక్ అని పిలువబడుతున్నది ఒకటి. దీని సమూహం ఒక దానిని కాలిఫోర్నియా రేడియో కంపెనీవారి విమానాగమన శాస్త్రపరిశోధనాలయంవారు పరీక్ష చేసి చూచారు. రెక్కలులేని పెద్దపైజామా విమానాన్ని ఒక దానిని తయారు చేయడం త్వరలో ప్రారంభించాలని వీరు అనుకుంటున్నారు.

ఎయిరోడైన్ జెట్ శక్తిని ఉపయోగించుకునేటట్లు చేస్తున్నది. రెక్కలు తీసివేస్తే మామూలు విమానం ఎలా వుంటుందో ఇది అలా వుంటుంది. ఇంజనునుంచి వెలువడే జెట్ పోటును (థ్రస్టు) ఎటువైపుకు కావాలనుకుంటే అటువైపుకు మళ్ళించుకోవచ్చు. దళాలను (ప్లేన్స్) అటూ ఇటూ మార్చే పద్ధతిద్వారా దీనిని సాధించవచ్చు. జెట్ పోటుసూటిగా క్రిందికివుంటే ఎయిరోడైన్ సూటిగా పైకి వెడుతుంది. జెట్ పోటు వెనకభాగాన్నే చాలా వరకు వుండవలసి వుంటుంది గనుక ఈ విమానం శబ్దాన్ని మించిన వేగంతో పరుగెడుతుందని భావించబడుతున్నది.

గ్రామీణ సంక్షేమ అంతరాతీయ మహాసభ

సికింద్రాబాద్, జూలై 9

డి. సి. సి. జాయింట్ సెక్రటరీ జె. వి. శాస్త్రులరావు అర్హసీతదిత బిరోపాదేశాల పర్యటించుటకు న్యూయార్క్‌లో ఈ నెల 12వ తేదీనుండి ప్రారంభంకాబోయే అంతర్జాతీయ గ్రామీణ సంక్షేమ మహాసభలో పాల్గొనుటకు వెళ్ళే సందర్భంలో కాంగ్రెస్‌వాదులు ఈ ఉపాధ్యక్ష పదవులు నిండు ఏర్పాటుచేశారు. శ్రీయుతులు ఎస్. ఆర్. వెంకటేశం, ఇ. సాంబయ్య, బి. వి. గురుమూర్తి తదితరులు వీరిని అభినందించారు.

పుష్కళ సం॥ ఆషాఢ శు॥ తదియ
రా. 11-0 ఆశ్లేష రా. 9-10
మ. వ. 11 14 మొ॥ 12-39 వరకు.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280

1956 జూలై 10
మంగళ వారము

తెలుగు దేశము - సరిహద్దు సమస్యలు

నవంబర్ నెలలోగా క్రొత్త రాష్ట్రాలు యేర్పడగలవని భారత ప్రభుత్వ హోంశాఖా మంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్‌గారు ఇటీవల ప్రకటించి యుండిరి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రము యెదుర్కొనవలసిన ముఖ్య సమస్యలలో సరిహద్దు సమస్యలు ప్రధానమైనవి. హైద్రాబాదు రాష్ట్రానికి సంబంధించినంత వరకు కొంత హెచ్చు తగ్గులతో సరిహద్దు సమస్యలు పరిష్కారమైనవని చెప్పవచ్చును. కొన్ని ప్రాంతాలలో సర్దుబాటులు చేసికొనవలసియున్నది. ఆ సర్దుబాటులు చేసికొనుట అంత పెద్ద క్లిష్ట సమస్యగా కనపడుటలేదు. ఈ సర్దుబాటులు అన్ని పక్షాలకు ఆమోద యోగ్యముగా జరుగగలవని ఆశించుచున్నాము. యేమైన పరిష్కారము కాక మిగిలియున్నచో సరిహద్దు సంఘ నిర్ణయానికి విడిచిపెట్టవచ్చును.

మద్రాసు, ఆంధ్ర రాష్ట్రాల మధ్య పరిష్కారము కావలసిన సరిహద్దు సమస్యలు కలవు. ఈ విషయమై ఆంధ్ర ముఖ్యమంత్రి గారు మద్రాస్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగారితో సంప్రదింపులు జరిపి యుండిరి. కాని ఆ సంప్రదింపులు సఫలము కాలేదు. అందుచేత మద్రాసు మరియు ఆంధ్ర రాష్ట్రాల మధ్య సరిహద్దులకు సంబంధించిన వివాదాల పరిష్కారముకొరకు సరిహద్దు కమీషన్‌ను నియమించవలెనని భారత ప్రభుత్వమును మద్రాసు ప్రభుత్వము కోరగలదని తెలియుచున్నది. పరస్పర సంప్రదింపులవలన సమస్యలు పరిష్కారము కానప్పుడు సరిహద్దు సంఘ నియామకము తప్ప గత్యంతరము కనపడుట లేదు. ఈ వివాదాలను గూర్చి తత్క్షణమే పరిష్కరించవలసిన తొందరపాటు యేమియును లేదనియు, వీనిని సావకాశముగా అన్ని రాష్ట్రాలు యేర్పడిన తరువాత సరిహద్దు సంఘ నియామకము ద్వారా పరిష్కరించుకొనవచ్చునని యు ఆంధ్ర ప్రభుత్వము అభిప్రాయ పడుచున్నట్లు తెలియుచున్నది. మద్రాస్ ప్రభుత్వము మాత్రము యీ వ్యవహారములో ఆలస్యము జరుగరాదనియు, వెంటనే పరిష్కారము కావలెననియు భావించు చున్నట్లు తెలియుచున్నది. ఈ విషయమై తుది నిర్ణయము భారత ప్రభుత్వము చేయవలసి యుండును మొత్తముమీద యిప్పుడో లేక మరి కొంతకాలం తరువాతనో యీ సమస్యల పరిష్కారానికి సరిహద్దు సంఘ నియామకము తప్పదు.

మద్రాసు రాష్ట్రములోనే కాక యితర పరిసర రాష్ట్రాలలో గూడ పరిష్కరించుకొనవలసిన సరిహద్దు సమస్యలు తెలుగు దేశానికి కలవు. సరిహద్దుల విషయమై రాష్ట్రాల యేర్పాటు సందర్భమున తెలుగు దేశానికి చాల అన్యాయము జరిగినది. కర్ణాటక ప్రాంతమునుండి తెలుగు దేశానికి న్యాయముగా రావలసిన కోలారు రాలేదు. బళ్ళారి ప్రాంతము యథార్థముగా తెలుగుదేశములో చేరవలసిన దైనప్పటికిని అట్లు జరుగలేదు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో యీ ప్రాంతము తెలుగుదేశములో చేరవలెనను వాదమునకు ప్రాతినిధ్యము వహించిన అభ్యర్థి ఓడి పోవుటతో బళ్ళారి తెలుగు దేశములో చేరగల అవకాశాలు నన్నగిల్లినవి. ఈ యెన్నికల ఫలితము పరిశీలించినప్పుడు మొత్తముమీద కన్నడ అభ్యర్థికి యెక్కువ వోట్లు వచ్చినప్పటికి కొన్ని ఫిర్కాలలో మాత్రము ఆంధ్ర అభ్యర్థికి అత్యధికమైన వోట్లు వచ్చినవి. కనీసము యీ ఫిర్కాలైనను తెలుగు ప్రాంతములో చేర్చబడుట అవసరము. ఈ విషయమై కూడ భారత ప్రభుత్వము ఆలోచించవలసి యున్నది.

ఒరిస్సాలోని కొంత ప్రాంతము న్యాయముగా తెలుగు దేశములో చేరవలసి యున్నది. ఆ విషయమై చిరకాలమునుండి ఆందోళనకూడ జరుగుచున్నది. గంజాం, కోరాపుట్టి ప్రాంతాలు అచ్చమైన ఆంధ్ర ప్రాంతాలు. మధ్య రాష్ట్రములోని చాందా, బస్తర్ ప్రాంతాలు కూడ తెలుగు దేశములోనే చేరవలసినవి. ఈ ప్రాంతాలలో కొన్ని ముఖ్యమైన పరిశ్రమలు కలవు. అందుచేత ఆర్థికముగా పారిశ్రామికముగా కూడ యీ ప్రాంతాలు చేరకపోవుట వలన తెలుగు దేశమునకు నష్టము జరుగగలదు. ఈ విధముగా పరిసర రాష్ట్రాలైన ఒరిస్సా, మద్రాస్, మైసూరు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో పరిష్కరించుకోవలసిన ముఖ్యమైన సరిహద్దు సమస్యలు తెలుగు దేశానికి కలవు. ఈ విషయమై మన రాజకీయ నాయకులు శ్రద్ధ తీసుకొని, పరిష్కారమును సాధించుట అవసరము. భారత ప్రభుత్వము మీద న్యాయముగా తెలుగు దేశములో చేరవలసిన ప్రాంతాలనుగూర్చి సానుభూతితో పరిశీలించి, సక్రమ నిర్ణయము గావించవలసిన కర్తవ్యము కలదు.

బాధా నివారిణి

కొత్తరకం ఔషధం

ఈస్టులాన్సింగ్, జూలై 9

పోలియో కంబెట్ (సోబాలియస్ అన్న పేరుతో పది సంవత్సరాలు తెలిసినటువంటిది) ఘటయినదిగా, దానికంటె ఎక్కువకాలం ఫలితాలిచ్చేదిగా కనిపిస్తున్న ఒక బాధా నివారక ఔషధాన్ని, ఒక మిషిగన్ రాష్ట్ర విశ్వకళా పరిషత్తు అధ్యాపకుడు తయారు చేశాడు. గంధక మిశ్రితాల అంగారక రసాయన శాస్త్రంలో పరిశోధన జరుపుతూ వుండగా ఆయన దీనిని కనిపెట్టడం జరిగింది.

పక్షంరోజుల మకాంతర్వాత రాష్ట్రపతి ఢిల్లీ ప్రయాణం

సికింద్రాబాద్ స్టేషన్‌లో ఘనమైన వీడ్కోలు

సికింద్రాబాద్, జూలై 9

హయిదరాబాద్‌లో పదిహేనురోజులు వుండి నేడు ప్రత్యేకరైలులో ఢిల్లీకి వెళ్ళిన రాష్ట్రపతికి ఘనమైనవీడ్కోలు ఇవ్వబడినది.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ రాగా సికింద్రాబాద్ రెజిమెంట్ యూనిట్ సైనిక బందానికి నమస్కరించినది. రైల్వేస్టేషనుకు రాష్ట్రపతిని సాగనంపడానికి హైద్రాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రగవర్నర్ దామోదరం సంజీవయ్య, హైద్రాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు గారు, వీరారెడ్డి యువరాజు, హైద్రాబాద్ శాసనసభ స్పీకర్ శ్రీ ఎస్. వైద్య, ప్రధాన న్యాయ మూర్తి శ్రీపతి రావు పల్నీకర్, నవాబ్ మోజంజాఖాన్ బహద్దర్, హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, ఉపమంత్రులు, ఎం-పీలు, ఎం-ఎల్-ఏలు, పి-సి-సి- అధ్యక్షులు జె.వి. నరసింగరావు ఉభయనగరాల మేయర్లు వచ్చారు.

స్టేషనునుండి బయలుదేరేముందు రాష్ట్రపతి ప్లాట్‌ఫారంపైకిరిగి అక్కడి ప్రజాసమూహం తెలిపిన శుభాకాంక్షల ముకుళితహస్తాలతో అందుకొన్నారు. ఉదయం తొమ్మిదిగంటలకు స్టేషనునుండి రైలుకదిలినది.

తమకు ఇక్కడి వాతావరణం మంచిపరిసరాలు సచ్ఛాయని తమ పదిహేనురోజులఉనికి ప్రశాంతంగా గడిచినదని రాష్ట్రపతి తెలిపారు-

ఈ పక్షంరోజులు వీరిఆరోగ్యం బాగానేఉన్నది.

రాష్ట్రపతి ఆగస్టు మూడవవారంలో మద్రాసునుండి వెళ్ళేటప్పుడు తిరిగి హైద్రాబాద్‌లో రాష్ట్రపతి నిలయమందు [illegible] ఉండబోవుచున్నారు. హైద్రాబాద్ తీతో [illegible] ఇక్కడి వాతావరణం బాగా [illegible] మున్నుందు ఇంకా [illegible] కాలం ఇక్కడ ఉండదలుస్తున్నారు. వచ్చేసంవత్సరం రాష్ట్రపతినిలయంలో పదివారాలకాలం రాష్ట్రపతి ఉండగలరని తెలుస్తున్నది.

రాష్ట్రపతినిలయంవద్ద తమకెంట ఉండు ఉద్యోగబృందానికి వసతి గృహాలు వెంటనే నిర్మించాలని డా॥ రాజేంద్రప్రసాద్ ఇచ్చిన ఉత్తర్వును బట్టి ఉద్యోగబృందంపట్ల వారుకనబరచేఆసక్తిని గ్రహింపవచ్చును. రాష్ట్రపతి తమ రాజధానినుండి దీర్ఘకాలం ఎప్పుడు బయటికివెళ్లినా తనవెంటఉండు ఉద్యోగ బృందం కూడా వారికుటుంబాలవెంటఉండు వాలని రాష్ట్రపతి అభిలాష. ఎందుకనగా వీరునిర్వర్తా తమకుటుంబాన్ని వెంటఉంచుకొంటారు. నిలయం వద్ద రాష్ట్రపతి నిన్న మూడుప్రదేశాలపరిశీలించారు- ఇక్కడ వీరి ఉద్యోగబృందానికై ఇండ్లుకట్టబడగలవు. ప్రస్తుతం 40 ఇండ్లు కట్టబడుచున్నవి- ఇవి ఆగస్టుమాసాంతంలోగా పూర్తిచేయబడగలవు.

తోలు, పీచు పరిశ్రమలు

అభివృద్ధికి ఆదనపు ధనసహాయం

న్యూఢిల్లీ, జూలై 9

తోలు, పీచు పరిశ్రమల అభివృద్ధి కోసమని అఖిలభారత ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డుకు, ఆంధ్ర, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇండియా ప్రభుత్వ విరాళాల రూపంగా నేమి, ఋణాల రూపంగా నేమి 20,91,000 రూ. మంజూరు చేసింది.

ఇందులో గ్రామీణ చర్మ కార పరిశ్రమఅభివృద్ధికిసుమారు6,42,000 రూ. కేటాయించబడింది. తోళ్ళూ, పదును చేసిన తోళ్ళూ, తోళ్ళతో తయారు చేసిన వస్తువులూ విక్రయించే నిమిత్తం పెద్దవి 6, చిన్నవి 27, విక్రయశాలలు నెలకొల్పబడతాయి. ఈ విక్రయశాలలను నెలకొల్పడానికి సహకార సంస్థలకూ, చట్టబద్ధమైన రాష్ట్ర బోర్డులకూ విరాళాలుగా 1,22,000 రూ. ఋణాలుగా3,76,000 రూ. వంపకం చేయబడతాయి. ఈ డబ్బులో విక్రయశాలలకు నిర్వహణ వ్యయం, పెట్టుబడి వ్యయం సమకూర్చబడుతుంది-

తోళ్ళు ఒలిచి పదునుచేసే పద్ధతియలలో శిక్షణ సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి బొంబాయిలోని కోకాగ్రామోద్యోగ కేంద్రం, పశ్చిమ బెంగాలులోని ఖాదీ ప్రతిష్ఠానంతో సహా ముందు సంస్థల కూ 50,000 రూ. విరాళంపంపకంచేయబడుతుంది. కొత్తగా 100 గోతులు తవ్వకానికి, 100 పాత గోతులు బాగు చేయడానికి 25,000 రూ. విరాళం మంజూరు చేశారు.

పీచు పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం దేశమంతటా 100 శిక్షణ ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పబడతాయి- అఖిలభారత ఖాదీగ్రామ పరిశ్రమల బోర్డుకు ఇందుకోసం 1,56,400 రూ. విరాళంగాను, 3 లక్షలు ఋణంగా నూ మంజూరు చేయబడింది.

ఆంధ్రరాష్ట్రంలో వంటకుపయోగించని నూనెలతో సబ్బు తయారు చేసే పరిశ్రమను అభివృద్ధి చేయడానికి 18,876 రూ. ఋణం మంజూరు చేయబడింది. ఈ పరిశ్రమనే అభివృద్ధి పరచే నిమిత్తం ఢిల్లీ రాష్ట్రానికి కిందటి సంవత్సరం మంజూరు చేసిన 4,200 రూ- గ్రాంటు, 9,200ఋణం ఈఏడు వాడుకోడానికి అనుమతియివ్వబడింది. దీనితోపాటు, గానుగనూనె పరిశ్రమ అభివృద్ధికి కిందటి సంవత్సరం మంజూరు చేసిన 40,000 రూ. ఋణం, 7,000 రూ. విరాళం ఈ ఏడు వాడుకోడానికి అనుమతియివ్వబడింది. జరుగుతున్న సంవత్సరంలో వివిధ ప్రాంతాలలో ఖాదీగ్రామ పరిశ్రమల ప్రదర్శనాలను ఏర్పాటు చేయడానికి అఖిలభారతఖాదీగ్రామ పరిశ్రమల బోర్డుకు, 8,2,355 రూ. మంజూరు చేయబడింది.

వీహారులో గయవద్ద పెద్ద ఎత్తున ఒకప్రదర్శనం, రాష్ట్ర స్థాయిలో నాలుగు ముఖ్యరకం ప్రదర్శనలు, 40 చిన్నరకం ప్రదర్శనలు, 110 సంచారకప్రదర్శనలు ఏర్పాటు చేయబడతాయి. కిందటి సంవత్సరం మంజూరు చేసిన 25000 రూ.తో ఈఏడు ఒక మోటారు వాను కొనడానికి బోర్డుకు అనుమతి యివ్వబడింది.

టాఫిక్‌ను నిరోధించే బూర్జువా పద్ధతి

నేటి ప్రజాస్వామిక కాలంలో ఆక్షేపణీయమని విమర్శ

హైద్రాబాద్, జూలై 9

ఎవరైనా ఉన్నతాధికారులు రాజవీధులనుండిపోవడం సంభవిస్తే ఆనవనరంగా గంటలకొలది దారిన బోయేకార్లను, రిక్షాలను పైకిళ్ళను ఆపడంజరుగుతుందని తనకు ఇంతకు పూర్వము ప్రత్యేకంగా రేవ తేదీన జరిగిన సంఘటనను తెలియజేస్తూ శ్రీ బి. రంగారెడ్డి ఇలా వ్రాస్తున్నారు:

నిన్న నేను సెక్రెటరియేట్ వైపు సాయంత్రం 4-30 గంటలకు కారులో పోతుండేసమయంలో నా కారుఆపు చేయబడింది, నా కారు వెనకాముందు చాలా కార్లు ఆగిఉన్నట్టు చూశాను. నేను ట్రాఫిక్ పోలీసు అధికారిని విషయము అడుగగా రాష్ట్రపతి రాజేంద్రబాబు గాంధీభవన్ వెళ్ళుతున్నారు కాబట్టి ట్రాఫిక్‌ను ఆపవలసినదని జవాబుచెప్పారు. దానిపైనేను జవాబుచెబుతూ అలా ఆపుచలచేయడానికి ప్రజానీకానికి ప్రకటనద్వారా ఏమీ తెలుపలేదన్నా ఆ అధికారి యేమి వినిపించుకోలేదు. నేనునాగమ్యస్థానాన్ని పదినిమిషాలలో చేరుకునేవాడిని. నన్నూ నాతోపాటు ఇతరులను దాదాపు నలుబదినిమిషాల పాటు ఆపుచేశారు.

శాశ్వతత్వదేశాలను పర్యటించేందర్భంలో అక్కడ రాదపాటలపై రాణులు రాజులు, ఉన్నతాధికారులు వెళ్ళుతుండే సంఘటనల నెన్నింటినో చూశాను. వినా ఆవిషయం దారినబోయే ప్రజానీకానికి ఎంతమాత్రం తెలియకుండా ప్రవర్తించేవారు. ఈవిషయంలో పోలీసుగలభాకూడా ఉండేదికాదు. ఏదేని ప్రత్యేకంగా ప్రజలకుద్దేశింపబడు సమావేశాలలో మాత్రమే పోలీసు వారిజోక్యంఉండేది. రాణులూ రాజులప్రవక్తిని ఏమాత్రంకనిండని గణరాజ్య ప్రతిపాదితమగు భారత దేశంలో అధ్యక్షులు, ప్రధానమంత్రులవంటి ప్రజాప్రతినిధులు రాజ బాటనపోతూఉంటే అనవసరంగా ప్రజానీకాన్ని, శకటాలను గంటలకొలది ఎందుకు ఆపవలసివస్తుందో అర్థరహితంగాఉంది. శ్రీ రాజేంద్రప్రసాదువంటి సాధుమూర్తి, సత్వశాలుడు కార్యార్థమై ఎక్కడికైనా వెళ్ళుతుంటే వారిని అడ్డగించేవారు కాని, ఆటంకపరిచేవారు కాని ఎవరుంటారో తెలియకుండా ఉంది. ఢిల్లీలో వీరే ఎటుపోయినను ఇక్కడైనంత హడావిడిఉండదు. హైద్రాబాదు పోలీసుఅధికారులు బందోబస్తువిషయంలో దారినబోవువాంకి ఇంతఇబ్బంది కలిగిస్తున్నారన్న విషయం శ్రీ రాజేంద్రప్రసాదులాంటి వారి వ్యవహారానికి బాధకలిగించకమానదు.

లేఖావళి

ఉన్నత విద్యా పరీక్షలు

ఆర్యా!

'1957నుండి ఉన్నతవిద్యా పరీక్షలలో' ప్రవేశపెట్టబడినా, కూర్చుండుటకు ఉపాధ్యాయులకు విద్యాశాఖ అనుమతి ఇవ్వకపోవడం అన్యాయము.'

ఉపాధ్యాయులు ఉన్నత విద్యా పరీక్షలలో కూర్చుండుటకు విద్యాశాఖ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయము ఇంతవరకు అజ్ఞనిచ్చుచు ఉపాధ్యాయుల విద్యాస్థాయిని పెంపొందించుకొనుటకు ఉత్తీర్ణులైన వారికి 'ప్రమోషనులు' ఇచ్చుచు ఉపాధ్యాయుల సుశిక్షణ పరచుచుండెనివి. కాని దురదృష్టవశాత్తుగా 1956-57 సంవత్సరము నుండి ఈ విధానమును కేవలము హైద్రాబాదువిద్యాశాఖ ఉపసంహరించుకొనినది. ట్రైనింగు పొందిన ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నత విద్యా పరీక్షా ప్రవేశమున కర్హులు- మిగత ట్రైనింగుపొందని ఉపాధ్యాయులకు అనుమతి యివ్వగూడదని 'కమీటీలు' విద్యాధికారులందరికీ పంపబడినవి.

ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నతవిద్యాభ్యాసన సౌకర్యము లున్నచో, ట్రైనింగు కాని ఉపాధ్యాయుల భవిష్యత్తు ఏమి? ట్రైనింగ్ పొందని ఉపాధ్యాయ వర్గము 'నైట్ కాలేజీలలో' చదువుచు, ఉన్నత విద్యాభ్యాసన మొనర్చుచు, ట్రైనింగ్‌కొరకు పిలువగానే సన్నద్ధంచకుండుట యీచర్యకు కారణమట! ట్రైనింగుకు సన్నద్ధంచని ఉపాధ్యాయులకు ఇకముందు పైపరీక్షల నొసంగుటకు కాని లేదా నైటు కాలేజీలలో చేరుటకు కాని యాజ్ఞ దొరకబోదని ఆదేశమిచ్చిన జాగుండెడిది. దీనినసునరించి ఇటు విద్యాశాఖకు కాని ఆటుఉపాధ్యాయులకు మనకు కాని నష్టములేమి సంభవిల్లకుండును. సామాన్యముగా విద్యాశాఖలో కనీసము [illegible] వరకు ట్రైనింగుకు అవకాశము లభించదు. వలసంవత్సరములతర్వాత శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు పై పరీక్షల నిచ్చిన లాభ పడునదెవుడు?

1956 వార్షిక పరీక్షలో ఉపాధ్యాయులు ఇంటర్, బి.ఏ. మరియు ఎమ్.ఎ. పరీక్షలలో ప్రైవేటుగా కూర్చుండి కొన్నిగ్రూప్‌లు మిగిలిన వారుగలరు- వారు 1957 వార్షిక పరీక్షలకొరకు తయారగుచున్నారు. వారికతియేమి? వారి యానలన్నియదియానలేనా? ఇంటర్ విధానము మారునని, 1957 వార్షిక పరీక్షకు తయారగుచున్నవారికి మార్గ మేది? మార్గాంతరము మనోబాధయే కావచ్చును? 'ప్రీయూనివర్సిటీ మరియు థ్రియియర్ డిగ్రీ కోర్సులు ప్రవేశపెట్టబడుచున్నవి. విద్యావిధానము మారు పరిస్థితులలో హైద్రాబాదు విద్యాశాఖగదువివ్వకుండ యీవిధమైన మార్పు తీసుకొని వచ్చుటచే నూరు మూటయేబది రూపాయలు విలువజేయు పుస్తకములు కొని చదివిన ఉపాధ్యాయుల నష్టమెంత నుండునో ఆలోచించిన తెలుసును. వీనిని గురించిన విషయము గవర్నరులో చూచవలేదు. కనీసము పూర్వపువిధానమునకు 1957మరియు 1958 వార్షిక పరీక్షలవరకు తవక్కీలు యిచ్చిన పైనమస్యలన్నియు రూపు మాసిపోవును- విదియొట్లున్ననుపూర్వపువిధానమును కనీసము 1958 వరకు అవలులోబెట్టుట అవసరము. ఈ సంస్కరణ సౌకర్యములు కల్పించనచో హతాశులైన 'బడుగు బడి పంతుళ్ళ పరిస్థితి ఊహించ శక్యము కాదు. దయార్ద్రహృదయులైన హైద్రాబాదు విద్యాధికారులు ఈ విషయము ఆమూలాగ్రముగా ఆలోచించి 1958 వరకు పూర్వపు విధానమునకు గడువివ్వగలరని ప్రార్థన.

నిరిపిల్ల
9-7-56

ఇట్లు
కొందరు
బడి పంతుళ్ళు

హైద్రాబాద్ చర్మ కారిక సంఘం

హైద్రాబాద్, జూలై 9

రెవిన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారిని జనగామ వరంగల్ తాలూకాల చర్మకార్మిక సంఘ ప్రతినిధివర్గం శ్రీయుతులు ఎమ్. సాయన్న, జె-ఎస్- సాయన్న గారలనాయకత్వాన ఇటీవల కలసినది. చర్మాన్ని పదును చేయుటకు ఉపయోగించే బెరడు హర్రాజ విషయమై మాట్లాడి బీడ వర్గాల ప్రోత్సహించే మధ్యవర్తులకు కాంట్రాక్టు ఇవ్వక ఇట్టి సంస్థలకు ఇవ్వవలెనని కోరినది. మంత్రిగారు తాము చేయగలిగిన సహాయాన్ని చేయగలమని వాగ్దానిచ్చారు. ఈ ప్రతినిధివర్గంతో పాటు వి. రామారావు ఎం-ఎల్-ఎ- డి- రాజయ్య దళితజాతి సంఘ అధ్యక్షులు బి. దానయ్య మున్సిపల్ కౌన్సిలర్ సి-బి- ఆంధ్రాస్ హైద్రాబాద్ చర్మ కార్మికుల సంఘ అధ్యక్షులు గూడా కలిశారు.

జూనియర్ సెక్రటరీ పరీక్షలు

ఆర్యా!

నిన్న నేడు జూనియర్ సెక్రటరీ ఉద్యోగాలను భర్తీ చేయడానికి పబ్లిక్ సర్వీస్ కమీషన్ తరఫున పరీక్ష సిటీ కాలేజీలో జరిపించబడినది- పరీక్షలో రెండు ప్రశ్నాపత్రము లీయబడినవి- మొదటిప్రశ్నాపత్రములో ఒక వ్యాసము రెండు అనువాదభాగములు ఉన్నవి. మాకు తెలియజేయబడిన ఇంటిమేషన్ పత్రము ననుసరించి ఇంగ్లీషులో వ్యాసము, తెలుగు ఇంగ్లీషు భాషలలో అనువాదము లుండగలవని తెలుపబడింది. పరీక్షా హాలులో తద్విరుద్ధముగా కేవలం తెలుగులోనే ఒక వ్యాసం వ్రాయాలని ఉంది. 'ఆతెలుగు వ్యాసమైనను రెండుపుటలకు మించకుండా వ్రాయాలని తెలుప బడినది. నిన్నటి ప్రశ్నాపత్రమును ఏ. టి. యస్. సి., విద్యార్థి యైనను సులభముగా జవాబు వ్రాయగలంత సులభముగా నున్నది. అనలు రెండుపుటల వ్యాసభాగంద్వారా పరీక్ష పడి విజ్ఞానాన్నిగాని, భాషా విజ్ఞానాన్ని గాని, ఎలా పరీక్షింపగలరో దురూహంగా ఉంది.

ఇకపోతే నేటి పరీక్షాపత్రంలో కొంతభాగం లోకల్ గవర్నమెంటు పరిజ్ఞానాన్ని పరీక్షించుటకును, మిగతా భాగాన్ని లోక జ్ఞానాన్ని పరీక్షించుటకు అనుకూలంగా ఉన్న ప్రశ్నాపత్రము ఇయ్యబడగలదని మాకు పంపించిన ఇంటిమేషన్ పత్రములోకలదు. తీరా పరీక్షా హాలులో ప్రశ్నాపత్రం మొదటి ప్రశ్నాపత్రంవలెనే గోచరించింది. ప్రశ్నాపత్రంలో ఉన్నవి మొత్తం నాలుగు ప్రశ్నలు; ప్రతి ప్రశ్నలో కొన్ని భాగములు అందు 'ఛాయిస్' ఇవ్వబడింది- మొదటిప్రశ్నలో లోకల్ గవర్నమెంటు పరిజ్ఞానాన్ని పరీక్షించుట కియ్యబడిన ప్రశ్నాభాగం ఛాయిస్‌లోనే ఎగరగొట్టవచ్చును- అలా చేయ నిచ్ఛగించని వారికిసైతం ఆ ప్రశ్నాభాగము లేమాత్రం లోకల్ ప్రభుత్వ పరిజ్ఞానాన్ని తెలియ జేసికొనుటకు [illegible] లేదు.

ఈ [illegible] పరీక్ష పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యాన [illegible] వలసినంత గణనీయంగా లేదు- మొదటిపత్రము తెలుగుదేశినను తెలుగు భాషా పరిజ్ఞానాన్ని గాని తుదకు తెలుగు పరిజ్ఞానాన్ని గాని పరీక్షించనట్టిదిగాలేదు- ఇక రెండవ పత్రం లోకల్ గవర్నమెంటు విజ్ఞానాన్ని పరీక్షించునంతటి స్థాయిలో లేదు. ఈ పరీక్షా పత్రముల కోరిక చూస్తే ఇదివరకే జూనియర్ సెక్రటరీ ఉద్యోగాల కైంకర్యం విషయంలో ప్రచారంలో ఉన్నవార్తలు సత్యదూరమని నిరూపించు కొనవలసిన బాధ్యత పబ్లిక్ సర్వీస్ కమిషన్ పైన గూడ ఉంది-

పరీక్ష ఉత్తీర్ణులైన వారిని వీలైనంతఅధికసంఖ్యలో ఇంటర్వ్యూకు పిలిచి అన్నిటా అర్హులైనవారినే జూనియర్ - సెక్రటరీల ఉద్యోగాలకు నియమించ వలసిన కురుతరబాధ్యత పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులపై ఎంతైనా ఉంది- ప్రజాస్వామ్య యుగంలోని పోటీజం, ఆశ్రితజన పక్షపాతం మొదలగువాటికి అవకాశం లేదని ఉన్నతాధికారులు ఆదరణీయ నిరూపించాల్సి ఉంది-

ఇట్లు,
కె. యల్.
జగన్నాధరావు,
ముషీరాబాదు

9-7-56

సోఫీ దివ్యౌషధము!

సాఫీ

రక్తమును శుభ్రపరుచుటకు, దివ్యౌషధము
సాఫీబాటల్ వెల కేవలము 1 రు. మాత్రమే.

హామదర్ద్ దవాఖాన (ట్రస్ట్) ఢిల్లీ.

విష్వార్ అండ్ కంపెనీ, డిస్ట్రిబ్యూటర్స్
హామదర్ద్ దవాఖాన (ట్రస్ట్) బ్రాంచి మేనేజర్ హైదరాబాదు.

జమ్మి వారి లివర్ క్యూర్

ఇన్‌ఫెక్షైన లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

మా ఖాతాదార్ల అనుకూలత లాభముకొరకు మా డాక్టరు ప్రతినెల తప్పకుండా సంప్రదింపులకొరకు ఈ క్రింద చెప్పబడిన ప్రదేశములలో వాటిఎదుట తెలుపబడిన సమయముల యందు దొరకగలరు.

నోటు: ప్రతి ప్రదేశమందు సంప్రదింపుల వేళలు. ఎ. యమ్. 9 నుండి 11 వరకు. పి. యమ్. 3 నుండి 5 వరకు.

స్థలము.	తేది.	అడ్రసు.
తెనాలి.	12 వ (ఎ. యమ్.)	కన్యకాపరమేశ్వరి సత్రము
గుంటూరు.	14 వ (ఎ. యమ్)	మెడికల్ స్టోర్సు, కొత్తపేట
మచిలీపట్నము.	16 వ (ఎ. యమ్)	ఆనంద ఫార్మసి కామిస్సు. మెయిన్‌రోడ్.
రాజమహేంద్రవరము.	19 వ (ఎ. యమ్)	ఈశ్వర్‌దాస్ అండ్ కం. మెయిన్‌రోడ్.
భీమవరం.	20 వ ఎ. యమ్)	ప్రసాద్ సన్సు అండ్ కం. కామిస్సు
	ప్రతినెల ఆఖరి	[illegible] అండ్
	ఆదివారము	[illegible]
		పి. యమ్.
ఖరగపూర్	4 వ ఎ. యమ్	యునైటెడ్ మెడికల్ స్టోర్స్ కామిస్సు అండ్ డ్రగ్గిస్సు, రైల్వే మార్కెట్.

జమ్మి వెంకట రమణయ్య అండ్ సన్సు
హెడ్ ఆఫీసు:- మచ్చా రు.

బ్రాంచీలు:

ఓరుగంటి వారి వీధి విజయనగరం:	132/1, హారిజన్ రోడ్ కలకత్తా.	తాండవి వారి వీధి లీలామహల్ దగ్గిర, గవర్నర్‌పేట, విజయవాడ.

కన్సెషనల్ రిటరన్ టికెట్లు

1956 సం॥ జులై 15 వ తేది నుండి 1956 సం॥ సెప్టెంబరు 15 వ తేది వరకు (రెండు రోజులు కలుపుకొని) ఈ మధ్య కాలములో 1, 2, 3 తరగతుల ప్రయాణీకులకు 1 1/2 సింగిల్ జర్నీ ఫేర్ చొప్పున కన్సెషనల్ రిటరన్ టికెట్లు లోకల్ అండ్ టూరిస్టింగ్ స్టేషనుల యందు ఈ క్రింది షరతులమీద ఇవ్వబడును.

రిటరన్ టికెట్లు 300 మైళ్ళకు పైనఉన్న స్టేషనులకు మాత్రమే ఇవ్వబడును. 301 మైళ్ళకు తక్కువ దూరములోఉన్న స్టేషనుల విషయమై రెండు సింగిల్ జర్నీ ఫేర్లు కలిసి 301 మైళ్ళకుగల రిటరన్ ఫేర్‌కన్న ఎక్కువగా ఉన్నయెడల, 301 మైళ్ళకుగల ఛార్జీతో రిటరన్ టికెట్టు ఇవ్వబడును.

రిటరన్ టికెట్ల వ్యవధికాలము ఈక్రింది విధముగా ఉండును. మరియు టికెట్లు ఇవ్వబడిన తేది అర్ధరాత్రి నుండి ప్రారంభమగును.

301-500 మైళ్ళు	...	20 రోజులు.
501-750 "	...	25 "
751 అంతకుపైన.	...	30 "

1956 సం॥ సెప్టెంబరు 30 వ తేది అర్ధరాత్రి తరువాత రిటరన్ టికెట్లలో రిటరన్ జర్నీ పూర్తిచేయుటకు ఎంతమాత్రము వీలులేదు. అడ్వాన్సు బుకింగ్‌కు అవకాశమున్నప్పుడు వ్యవధి గడువు ప్రయాణము మొదలిడురోజు అర్ధరాత్రి నుండి లెక్క చేయబడును

తిరుగుప్రయాణములో, ప్రయాణము ఆపుటకు ఎంతమాత్రము వీలులేదు. కాని మామూలు సింగిల్ జర్నీ టికెట్లకు చెందియున్న నియమముల ప్రకారము మొదలిడు ప్రయాణములో ఆపుదల చేయవచ్చును.

ప్రయాణీకులు, రిటరన్ జర్నీ ప్రారంభించునప్పుడు వారివద్ద నున్న సగము రిటరన్ టికెట్టును బుకింగ్ ఆఫీసులో కనుపరచి తిరుగు ప్రయాణము ప్రారంభమగు తేదీని దానిమీద నమోదుచేయించుకొనవలెను.

సగము రిటరన్ టికెట్లను పొందియున్న ప్రయాణీకులు వాటిమీద తిరుగు ప్రయాణము మొదలిడు తేదీ నమోదుచేయించుకొనియెడల అట్టివారు టికెట్టు లేకుండా ప్రయాణముచేయువారువలె పరిగణింపబడుదురు.

మూడు సంవత్సరములకు పైన, పన్నెండు సంవత్సరములకు తక్కువ వయస్సుగల పిల్లలకు కన్సెషన్ ఛార్జీలో సగముఛార్జి చేయబడును.

పూర్తి వివరములు, సంబంధించిన స్టేషనుమాస్టర్లనుండి పొందగలరు.

సెంట్రల్ అండ్ వెస్టరన్ రైల్వేస్

ప్రథమ చికిత్స శిక్షణ తరగతులు

డాక్టర్ ఖత్రీచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జులై 9

బ్యాచులర్ క్వార్టర్స్‌లో శ్రీ నాగార్జున బౌద్ధవిహార కేంద్రకార్యాలయమందు ప్రథమ చికిత్స శిక్షణ తరగతులకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెసు డైరెక్టర్ డాక్టర్ ఖత్రి ప్రారంభోత్సవం చేస్తూ వ్యాధి నివారణకన్నా ముందు జాగ్రతల తీసుకొని నిరోధించుట ముఖ్యమని అన్నారు.

హైదరాబాద్ ప్రదేశ్ భారత యువక సమాజం మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ సమష్టి ఆధ్వర్యములో నిర్వహించ బడుతున్నవి.

గ్రామీణ ప్రాంతాల ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకొనాలని సాధారణంగా వ్యాపించే వ్యాధుల నిరోధించుటకు అవసరచర్యల తీసుకొనునది ఎక్కువ అన్నప్రజల తెరచి గూడా లాభంలేదని ఖత్రీఅన్నారు. సంఘ సంక్షేమ కార్యక్రమాలకు తమశాఖ పూర్తి సహాయ సహకారముల ఇవ్వగలదని తెలిపారు.

భారత యువక సమాజ కన్వీనర్ వి. నారాయణరెడ్డి ప్రధాన అతిథి అగు ఖత్రీని ఆహ్వానించారు. తమ సమాజ ఆదర్శాలు ఉద్దేశాలు కార్యక్రమాల సంక్షిప్తంగా ఒక నివేదికలో పేర్కొన్నారు.

తెలంగాణాలోనే కాక ఆంధ్రలో గూడా ఎన్నికలు

అవసరమని విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభ తీర్మానం

హైదరాబాద్, జులై 9

ఈ నెల ఆరవ తేదీతో ఇక్కడ పూర్తి అయిన విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభ ఆరు రోజుల సమావేశములందు 1957లో ఏర్పరచబడబోయే నూతన రాష్ట్రాలన్నింటిలో ప్రస్తుత శాసనసభల కాలపరిమితి ఎన్ని సంవత్సరాల వరకున్నప్పటికీ అన్నింటి జనరల్ ఎన్నికల జరిపించాలని ఒక తీర్మానాన్ని చేసినది. ఆంధ్ర ప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతమందే జనరల్ ఎన్నికల జరిపించుటకు రెండు సంవత్సరాల క్రితమే ఆంధ్రదేశంలో ఎన్నికలుజరిగాయన్న కారణాన అక్కడజరుపబడగూడదని నిర్ణయించినందుకు ఆక్షేపణను ఈమహాసభ తెలిపినది. కేరళ పంజాబ్‌లలో ఈ విధంగా ఎన్నికలు కొన్ని ప్రాంతాలలో ఆపబడక అంతటా జరుపబడనున్నవని అట్టి విధానమునే ఇక్కడ అనుసరించాలని కోరినది.

నూతన ఆంధ్ర రాష్ట్రానికి ఒకే లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉండాలనే కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదనకు అసంతృప్తిని తెలుపబడినది. మహారాష్ట్రంలో బొంబాయి నగరం చేర్చబడాలని మరొక తీర్మానం చేయబడినది

మునిసిపల్ సరిహద్దులలో ఆక్టోరాయ్‌పన్ను విధింపు

హైదరాబాద్, జులై 9

మి. గోవిందసింగ్ అధ్యక్షతన సోషలిస్టుపార్టీ నగరకమిటీ సమావేశం జరిగినప్పుడు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సరిహద్దులలో ఆక్ట్రాయ్‌పన్ను విధించబడుతున్నందుకు ఆందోళన తెలుపబడినది.

కాంగ్రెస్ మునిసిపల్ పార్టీ ఈ పన్ను విధించబడకుండా చూడాలని కోరినది.

హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ భండార్

హైదరాబాద్, జులై 9

ఈ నెల 19వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు సుల్తాన్‌బజారులో ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారిచే హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ భండార్‌కు ప్రారంభోత్సవంచేయబడుతుంది. దీనిని హైదరాబాద్ ఖాదీ సమితి నిర్వహింపగలదు.

దీనిలో నిర్నల్, బిద్రినగిషి చేయబడిన సామగ్రి, కాశ్మీర్ ఉన్ని వస్త్రాలు, సిల్కు వస్త్రాలు మున్నగునవి విక్రయింపబడగలవు.

భారతదేశంలో సమాజ వికాస కార్యక్రమాలు

సాధించిన అభ్యుదయం గూర్చి విదేశనిపుణుడు విల్సన్ ప్రశంస

"గ్రామసీమలలో సాంఘిక మార్పులను కొనితెచ్చి అభివృద్ధి కృషిని ప్రశంసనీయంగా కొనసాగించడానికీ, నిర్మాణాత్మకమైన అభ్యుదయసాధనకు గ్రామీణులను సన్నద్ధం చేయడానికి భారతదేశంలోనమాజ వికాస కార్యక్రమాల ద్వారా మహత్తర ప్రయత్నం జరుగుచున్నది. వినూత్న లక్ష్యాలు, క్రొత్తదృక్పథం గల యీ కార్యక్రమం భారతదేశంలో తొలిసారిగా అమలుజరుగుతున్నది. ఈ ప్రయత్నం సఫలమైతే ప్రపంచం మొత్తంమీద యీ కార్యక్రమంయొక్క ప్రభావం ప్రసరించగలదు." అని భారత దేశంలోని సమాజ వికాస కార్యక్రమాల పరిస్థితిని సుసిశితంగా పరిశీలించడానికి ఆహ్వానించబడిన పోర్టు థర్న సంస్థ సలహాదారుడు శ్రీ యమ్. యల్. విల్సన్ తాను తయారు చేసిన నివేదికలో పేర్కొన్నారు.

శ్రీ విల్సన్ ఆ నివేదికలోయింకా ఇలా అన్నారు:-

"వివిధదేశాల పౌరాణిక గ్రంథాలలోను ఆయా దేశాలలో దుష్టశక్తులకు, మంచి శక్తులకు జరిగిన సంఘర్షణలను వివరిస్తున్నాయి. దుష్టశక్తులను నిమ్నలించడానికి ప్రణాళికల ద్వారా సర్వశక్తులనూ సమీకరించి, ఆధునిక పద్ధతిలో అభ్యుదయాన్ని సాధించడానికి భారత దేశంలో అమలు జరుగుతున్న సమాజ వికాస కార్యక్రమాన్ని మించినది మరొకటి లేదు."

శ్రీ విల్సన్ అమెరికా సమాజాభివృద్ధి కార్యక్రమాలలో 50 సంవత్సరాల అనుభవం సంపాదించిన ప్రవీణుడు. ఆయన గ్రామాభ్యుదయ విషయాలలో నిధి. ఆయన యీ సంవత్సరం మార్చిలో భారత దేశానికి వచ్చి, దేశం వివిధ ప్రాంతాలలోని 10 సమాజ వికాస కార్యక్రమ ప్రాంతాలను, 17 శిక్షణ కేంద్రాలను పర్యటించారు. ఆయన యిదివరకు ఒకసారి 1952 లో యీ కడకు వచ్చారు. గత నాల్గు సంవత్సరాలలోను భారతదేశం యీ రంగంలో ప్రశంసనీయమైన అభ్యుదయాన్ని సాధించినదని ఆయనపేర్కొన్నారు.

అమెరికాలో సమాజాభివృద్ధి కార్యక్రమం నలభై రెండు సంవత్సరాలనుండీ అమలు జరుగుతున్నది. ఆకార్యక్రమంక్రింద యెంతసిబ్బందీ అయితే వుందో, భారతదేశంలోని సమాజ వికాస కార్యక్రమాలక్రింద కూడ అంత సిబ్బందీ వున్నది." అని ఆయన పేర్కొన్నారు.

ప్రజల కార్యక్రమం

ఇది ప్రజల కార్యక్రమమా? లేక ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమమా అనే సందేహం పలుసార్లు వచ్చింది. దానినిగురించి అనేకసార్లు ఆలోచించాను. అన్ని విషయాలు కూలంకషంగా పరిశీలించిన తర్వాత అది ప్రజల కార్యక్రమమే అనే నిర్ధారణకు వచ్చాను. ఈ కార్యక్రమంక్రింద పనిచేస్తున్న వారందరూ విశాలహృదయంతో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమం సాధిస్తున్న అభ్యుదయాన్ని విలువ కట్టడానికి ఒక స్వతంత్ర సంస్థ నెలకొల్పబడింది.

గ్రామసేవికులు సంతృప్తికరమైన కృషిని సాగిస్తున్నారు. సేవాసక్తి, సహనశీలత, పనియందు ఉత్సాహం మొదలైన మంచి లక్షణాలు వారిలో ఎక్కువగా వున్నాయి. విరామ మెరుగకుండా వారు కృషిని సాగిస్తున్నారు.

ప్రాజెక్టు సిబ్బందీ, అభివృద్ధి ప్రాంత ఉద్యోగుల విషయంలో వారికి శిక్షణ తీవ్రతరం చేయాలి.

సమాజ వికాస కార్యక్రమ ప్రాంతాలలో గ్రామ పంచాయితీలను అభివృద్ధి చేయాలి. అభివృద్ధి సలహా సంఘాలు కూడా అతిముఖ్యమైనవి.

సమాజ వికాస కార్యక్రమాల విషయంలోఇండియా, అమెరికాలు తాము సాధించిన అనుభవాన్ని పరస్పరం తెలియచెప్పుకోవాలి. ప్రభుత్వ సంస్థలు స్థానిక స్థాయిలో సమన్వయాన్ని సాధించడం, యీ కార్యక్రమం సాధించిన అభ్యుదయానికి ఎప్పటికప్పుడు విలువకట్టడం. ఈ రెండు సూత్రాలు అమెరికా అనుసరించాలి. అమెరికాలో యీ కార్యక్రమం అతి మెల్లిగా అభివృద్ధిలోకి వచ్చింది. భారతదేశంలో కూడా అదేవిధంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతివ్యక్తి తనస్వంతపనిగా భావించి అమెరికాలో యీ కార్యక్రమాన్ని సాగిస్తున్నారు

సమాజ వికాస కార్యక్రమం విషయంలోపరిశీలనలు, పరిశోధనలు జరపడానికి ఒక కేంద్ర సంస్థను నెలకొల్పే విషయం ప్రభుత్వపరిశీలనలో వున్నది. ఈ రెండు దర్శనాలు భారతదేశంలోని గ్రామప్రజలకు ప్రయోజనాలు కలిగి చదానికీగాక, ప్రపంచ మందంతటిలోని గ్రామప్రజలసంక్షేమ సాధనకు తోడ్పడగలదు."

ఎలక్ట్రికల్ యంత్రాలు

భారతదేశానికి సప్లయి

లెనినగ్రాడ్, 9-7-56: లెనిన్‌గ్రాడ్ "ఎలక్ట్రోసిలా" యంత్రాగారంలోని డిజైనర్లకు, టెకనాలజిస్టులకు, కార్మికులకు, ఫోర్మెన్‌లకు డిజైన్లమీద "టి-ఆర్డర్, ఉష్ణదేశాల కొరకు" అన్నచిహ్నం చూడడం సర్వసాధారణమై పోయింది. వియత్-నామ్, భారతదేశం, బర్మాలకు కొత్త ఎలక్ట్రికల్ యంత్రాలు పంపబడనున్నాయి- భారతదేశం కొరకు తయారుచేయబడుతున్నటర్బో జనరేటర్ల వివరాలను నికొలాయ్ దబెల్యియెవ్ అను డిజైనర్ తెలియజేసాడు.

ఈ టర్బో జనరేటర్ డిజైను కొంత అసాధారణమైనదని ఆతడన్నాడు. ఆ యంత్రాలు పనిచేయవలసిన దేశాల శీతోష్ణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యిలా తయారు చేయడం జరిగింది. గాలిలో చెమ్మ ఉండడం మూలాన యంత్రాలు దెబ్బతింటాయన్న విషయం మీకు తెలిసిందే, అందువల్ల సాధారణ లోహాలకు బదులు ఇత్తడి, కంచు, స్టెయిన్‌లెస్ స్టీల్ ఉపయోగింపబడుతున్నాయి.

భిలాయ్ ఉక్కుకర్మాగారం

యంత్రాలసరఫరా

బెల్గ్రేడ్, 9-7-56:- భిలాయ్ ఇనుము, ఉక్కు కర్మాగారానికి యంత్రాలుసరఫరాచేస్తున్న యంత్రాగారాలలో ఉక్రేనియన్ కు చెందిన మూలటోవ్ కర్మాగారం ఒకటి మిత్రభారతదేశానికి పంపనున్న యంత్రాలలో మొదటి విభాగం పడవలలోకి ఎక్కించబడినది.

భారత యంత్రాగారం లోని బ్లాస్టుఫర్నేస్, ఓపెన్-హెర్తు రోలింగ్‌మిల్లు, తదితర పూపులకుఅవసరమయిన యంత్రాలలో అర్ధభాగాలను యంత్రాలను మూలటోవ్ కర్మాగారము ఉత్పత్తి చేస్తున్నది. ఈసంవత్సరం చివరినగం పూర్తి కావాలి.

ఈఆర్డరును పూర్తిచేయడానికి కార్మికులు చాలాఆసక్తిని చూపుతున్నారు.

భారత రిపబ్లిక్ యొక్క ఇనుము, ఉక్కు కర్మాగారాన్ని నిర్మించుటలోమా పాత్రనుపహించుటకుమేము యెంతో గర్వపడుతున్నాము అని చెప్పాడు, నికొలాయ్ త్వెర్డుఖ్లెబ్. అక్కడ పనిచేస్తున్న ఫిట్టర్ లీము తాకు అతడు నాయకుడు.

బెల్గ్రేడ్ మెటలర్జికల్ యంత్రాగారము భారత యంత్రాగారంకొరకు ఎనిమిదవందల రకాలపైగా యంత్రాలనుతయారుచేస్తున్నది.

భారతదేశంలోని ఉష్ణపరిస్థితులకు అనుకూలంగా ఉండేటట్టుగా పెద్ద ఉత్పాదకశక్తిగల కన్వేయర్లను ఈ యంత్రాగారము తయారుచేసింది.

సూడాన్ నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

శ్రీ అబ్దుల్లా ఖలీల్ ప్రధాన మంత్రియైనారు

ఖార్టోమ్, జులై 9

సూడాన్‌యొక్క నూతన మంత్రివర్గంలో మొత్తం 16 గురు మంత్రులున్నారని అధికార ప్రకటనవల్ల తెలియ వచ్చింది. నూతన మంత్రివర్గానికి ఉమ్మా పార్టీ అధినేత శ్రీ అబ్దుల్లాఖలీల్ ప్రధాన మంత్రియైనారు. నూతన మంత్రివర్గంలో ఆర్గురు ఉమ్మా పార్టీ సభ్యులు, స్వాతంత్రులర్ ప్రజాస్వామ్య పార్టీనుండి ఆర్గురు సభ్యులు, ముగ్గురు లిబరల్ పార్టీ సభ్యులు, ఒకరు రిపబ్లికన్ సోషలిస్టుపార్టీ వారు నాల్గురు. ప్రధాన మంత్రికి రక్షణశాఖకూడ అప్పగింపబడింది. విదేశాంగశాఖ ఉమ్మాపార్టీ మంత్రివర్గ సభ్యుడగు శ్రీ అహమ్మద్ బాహాగబ్‌కు అప్పగింపబడి ది న్యూనాపులర్ ప్రజాస్వామ్యపార్టీ సభ్యుడగు శ్రీ మీర్ గనీహమ్‌జా ఉప ప్రధాన మంత్రి అయినాడు. ఆంతరంగిక వ్యవహారాల శాఖను ఉపమంత్రిగారి పార్టీ సభ్యుడగు శ్రీ అబ్దుల్ రహమాన్‌గారు స్వీకరించారు-

వాడేయ్యవ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
లైసెన్సు నం. 4941
(గల్దారు రేట్లు)

హైదరాబాద్ 9-7-1956

120 శేర్ల వల్లా ఒక్కంటికి

నాడుబియ్యం కొ॥	48-0-0	50-0-0
నాడుబియ్యం సా॥		
సంబర్లు కొ॥	51-8-0	53-0-0
సంబర్లు సా॥		
సాంబర్లు కొ॥	58-8-0	61-0-0
నూకలు	35-8-0	61-0-0
వరంగల్ సాం॥ కొ॥	60-0-0	63-0-0
కందులు పెద్దవి	44-11-0	45-0-0
కందులు లంబిన్నవి	39-0-0	40-8-0
మినుములు	55-0-0	60-0-0
లంకలు	38-0-0	38-8-0
సెనగలు	39-8-0	40-0-0
జెల్లం	32-0-0	36-0-0
తెల్లజొన్నలు	44-8-0	52-0-0
పచ్చజొన్నలు	35-8-0	36-12-0
మిరపకాయలు	190-0-0	255-0-0
కొడ్డుమిర్చి	180-0-0	200-0-0
పసుపు	88-0-0	108-0-0
పెనక్కు	40-0-0	43-7-0
ఉల్లిగడ్డ కొత్తది	10-8-0	12-8-0
చింతపండు కొ॥	52-0-0	57-12-0
కుసుమలు		
తెల్లనువ్వులు	95-0-0	115-0-0
ఇలాతిపలుకు (సం॥ 1. 3)		55-8-0
శోధన శక్కరి (సం॥ 1 3)		93-8-0
ఆముదాలు	52-8-0	53-0-0
పెద్దకందిపప్పు	58-0-0	60-0-0
చిన్నకందిపప్పు		53-0-0
శనగపప్పు		50-0-0
పెసరపప్పు	55-0-0	60-0-0
మినుపపప్పు		85-0-0
లంకపిండి		47-0-0
ధనియాలు	75-0-0	78-12-0
ఆవాలు	71-4-0	73-2-0
పులవలు	22-8-0	23-0-0
12 శేర్ల మణుము		
అల్లం	68--0	7-8-0
ఉల్లిగడ్డ	5-0-0	6-8-0
పల్కూనూనె		15-4-0
ఆలుగడ్డ		5 12-0
40 శేర్ల మణుము		
నెయ్యి	110-0-0	120-0-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

ప్రకటన

సమస్త జనులకు తెలియచేయడమేమనగా నాకైన చూలారాం తండ్రిపేరు దండిరాం- వయస్సు 35 సంవత్సరములు- కాపురము ఇంటి నెంబరు 61 మారేడుపల్లి- సికింద్రాబాదు వారు సికింద్రాబాదు భోలక్‌పూర్‌లో వున్న శ్రీరాష్ట్ర ఇల్లు నెంబరు 43 ను ప్లాటు నెంబరు 22/2 పైన కట్టినది ఈ క్రింద వ్రాయబడిన వారి వద్ద నుండి నాకైన కొనుటకు ఉద్దేశించినారు.

(1) అజీజున్నీస్సాబేగం జాజీ గులాంఅలీమహమ్మది వయస్సు 58 సంవత్సరములు కాపురం నయీదు తోట ఇంటి నెంబరు 461/A/14 కవాడిగూడ హైదరాబాదు. (2) పాంపారీ కాలయ్య వలదు లక్ష్మయ్య వయస్సు 47 సంవత్సరములు. (3) పాంపారీ పరశురాం, వలదు లక్ష్మయ్య, వయస్సు 43 సంవత్సరములు. (4) పాంపారీ నరసిములు, వలదు లక్ష్మయ్య, వయస్సు 36 సంవత్సరములు. (5) పాంపారీ పాపయ్య, వలదు లక్ష్మయ్య, వయస్సు 32 సంవత్సరములు.

నెంబరు 2, 3, 4 మరియు 5 వారు అన్నతమ్ములు సమిష్టి కుటుంబము. వీరి కాపురము చింతలబజారు బొల్లారం, వృత్తి టింబర్ మర్చంట్స్ మరియు కంట్రాక్టర్లు. ఎవరికైన ఇంటి నెంబరు 43 పైన ఎలాటి హక్కులు వున్న యెడల గిర్వి వున్న యెడల ఈ ప్రకటన తేది నుండి 15 దినములలో ఈ దిగువ వ్రాసియున్న పేరు గల వారితో కలిసి ఏమైన డబ్బు రావలసి వున్న యెడల తెలియచేయవలసినది. యిట్టి వాయిదా గడచిన తరువాత ఎవరికీ గాని ఏలాటి హక్కు వుండనేరదు.

సికింద్రాబాద్ (ద) ది. 10-7-1956 } పి. దత్తాత్రేయ బి. ఎ. బి. ఎల్ ఆడ్వొకేటు

కోనేరు మార్కెట్ వీధి, సికింద్రాబాద్

జి. రఘునాథమల్ బ్యాంక్ లిమిటెడ్

హైదరాబాదు రాష్ట్రములో కెల్ల పురాతన సంస్థ.

అన్ని విధముల బ్యాంకింగ్‌లో శ్రేష్ఠమైన సర్వీస్ సదుపాయము లిచ్చును.

ప్రయాణ సదుపాయము శాఖ. రైలు, ఓడ లేక విమానములమీద ప్రయాణము చేయుటకు మీకు అన్ని ఏర్పాటులు చేయుటకు సంస్థలు.

అబిడ్‌రోడ్, (Saba.) హైదరాబాదు-(ద)

18 వ సంయుక్త వారం
ఏ. వి. యమ్. వారి
"భాయి భాయి"
తా॥ అశోక్‌కుమార్, నిరూపరాయ్, కిషోర్‌కుమార్.
ప్రభాత్ అజంతా
(సిల్వర్ స్క్రీన్)
హైదరాబాదు. సికింద్రాబాదు
(Trupix.) కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి
బిమల్ రాయ్ ప్రొడక్షన్స్ సమర్పించు
"దేవదాస్"
తా॥ దిలీప్‌కుమార్, వైజయంతిమాల, సుచిత్రాసెన్.
మినర్వా స్టేట్
సికింద్రాబాద్. హైద్రాబాదు.
(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి 10 వ సంయుక్త వారము నేటి రాత్రి
రాజ్యం పిక్చర్స్ వారి 'హరిశ్చంద్ర'
[తెలుగు]
తా॥ లక్ష్మీరాజ్యం, రంగారావు, రేలంగి, సూరిబాబు, సూర్యకాంతం, కుచలకుమారి.
ప్రొడ్యూసర్: శ్రీమతి లక్ష్మీరాజ్యం. డైరెక్షన్: జంపన. M.A.B.E D.
సాగర్ ప్యారడైజ్ మార్కండేయ
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
(Cima) [ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.]

మిశ్రమ జాతి మెక్కజొన్న

హైదరాబాదులో అధికోత్పత్తి

హైదరాబాద్, జూలై 9

టెక్సాస్‌నుంచి వచ్చిన మిశ్రమ జాతి మొక్కజొన్న విత్తనాల పట్ల ఈ రాష్ట్రంలోని రైతులు విశేషంగా శ్రద్ధను కనబరిచారు-

డబుల్ క్రాస్ టెక్సాస్ 26 అనబడే ఈ మిశ్రమ జాతి విత్తనాలను ఇక్కడికి 15 మైళ్ళ దూరాన రాజేంద్ర నగర్ వద్దనున్న ప్రభుత్వ పరిశోధనాకేంద్రంలో నాటిచూడగా ఎకరానికి 6,000 పౌండ్ల మొక్కజొన్న గింజలు, 10,800 పౌండ్ల పొదులు, కంకులువగైరాలు ఉత్పత్తి అయాయి- మొక్కజొన్నల అత్యధికోత్పత్తి ఇదే-

హైదరాబాదులో బహుజనులు ఆహారంగా వాడుకునే ధాన్యాలలో జొన్నలు, వరితోపాటు మొక్కజొన్నలు కూడా ఒకటి-

ఈ అత్యధికోత్పత్తికి కారణమైన విత్తనాలు దాదాపు 200 రకాలవిన్నాయి-ఇవిఅమెరికాదేశాన్నుంచి, లాటిన్, అమెరికా దేశాలైన కొలంబియా, మెక్సికో, ఎల్ సాల్వడార్ కోస్టారికా, క్యూబాలనుంచి వచ్చాయి- ఈ శ్రాంతపు భూముల తీరు, వాతావరణం టెక్సాస్ 66 విత్తనాలతో పంటలు పండించడానికి అత్యంత అనుకూలంగా వున్నాయని పరిశోధనలు రుజువు చేశాయి-

వచ్చే పంట కాలంలో కరీంనగర్ జిల్లాలో రైతులకు ఈ కొత్త విత్తనాలను పంచాలని ప్రభుత్వం నన్నాహాలు జరుపుతున్నది- హైదరాబాదు రాష్ట్రంలో మొక్కజొన్నలు పండించే జిల్లాలలో ప్రధానమైనది కరీంనగర్ మొక్కజొన్నలను స్థానిక ప్రజలు విశేషంగా వాడుకుంటారు- మొక్కజొన్నలు అన్నం వండుకుంటారు- గంజికాచుకుంటారు-

మొక్కజొన్నల పరిశోధన కేంద్రానికి శంకుస్థాపన జరిగిన సందర్భంలో, రాష్ట్ర ప్లానింగు వ్యవసాయ మంత్రి చెప్పినట్లు, "హైదరాబాదు రాష్ట్రానికి నిజాంపాలు పంచదార వలె ధాన్యాగారమైనట్లయితే, కరీంనగరాన్ని గంజి కేంద్రమనవచ్చు"- మొక్కజొన్నల పరిశోధన కేంద్రం "ఇండియాలో మొక్కజొన్న పంట దారుల మక్కా"గా తయారవుతుందని తాను ఆశిస్తున్నానని కూడా ఆయన అన్నారు- కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ ఈ పరిశోధన కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

విదేశ మిశ్రమ జాతి విత్తనాల విషయంలో మాత్రమే శ్రద్ధవహిస్తూ వుండడం తమఉద్దేశం కాదనికూడా రాష్ట్ర ప్లానింగు వ్యవసాయ మంత్రి అన్నారు.

దేశీయమైన మిశ్రమ జాతి విత్తనాలు మాత్రమే నాలుగు కాలాల పాటు నిలకడగా అధికోత్పత్తి నివ్వగలవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు- అందువల్ల స్థానికంగా పండిన దాదాపు 400 రకాల మొక్కజొన్న విత్తనాలను తీసుకు పరిశోధనలు జరుపబడుతున్నాయి- రాబోయే మూడు, నాలుగు సంవత్సరాల కాలంలోనూ స్థానిక మిశ్రమ జాతి విత్తనాలు పెద్దపెట్టున వ్యవసాయానికి అందుబాటులోనికి రాగలవని ఆశించబడుతున్నది-

---

దామోదర్ లోయ కార్పొరేషన్

ఆనకట్టల వద్ద యాత్రికుల సౌకర్యార్థం హోటలు వసతి గృహాల నిర్మాణం

కలకత్తా, జూలై 9

దామోదర్ లోయ కార్పొరేషన్ తిలయ్యా మైథన్ ఆనకట్టల వద్ద పెక్కుహోటళ్ళను ఇండ్లను ఇక్కడికివచ్చు యాత్రికుల సౌకర్యార్థమై నిర్మించుచున్నది.

దామోదర్ లోయ కార్పొరేషన్ చైర్మెన్ సి. వి. వర్మ పత్రికా ప్రతినిధులకు ఈ విషయాన్ని తెలిపారు. ఇది విస్తరదబడి తొమ్మిది ఎనమిది మీండ్లునుండి తొమ్మిదవ సంవత్సరం ప్రవేశించినది. ఇది ప్రపంచపు పెద్ద ఆనకట్టలయినందున యాత్రికులు ఇక్కడికి విశేషంగా వస్తున్నారు. యాత్రికుల ఈతకు చేపలు పట్టడానికి విహారానికి తగు సౌకర్యాలు కల్పించబడినవి.

సిమెంట్ కార్మికుల సమస్యలు

ఈ నెల మూడవ వారంలో బొంబాయిలో సమావేశం

హైదరాబాద్, జూలై 9

అఖిలభారత సిమెంట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. సత్యనారాయణ రెడ్డి నాయకత్వమున ఆరుగురు సభ్యులతో కూడుకొన్న సంప్రదింపుల కమిటీ ఈ నెల మూడవవారంలో బొంబాయి నగరమందు అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ మేనేజిమెంట్‌తో సంప్రదింపులు జరుపగలదు. ఇందు పరస్పరం సంబంధించిన సమస్యలు చర్చింప గలవు.

అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన ఎనమిది సిమెంట్ కార్మికుల యూనియన్‌లు అఖిల భారత సిమెంట్ కార్మికుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి నాయకునిగా ఈ సంప్రదింపుల నిమిత్తమై వీరిని ఎన్నుకొన్నది:-

కెనరాయ్ అధ్యక్షులు సోనీయా సిమెంట్ వర్కర్స్ యూనియన్ బిహార్ ఎన్.వి. రంగారావు అధ్యక్షులు కృష్ణా సిమెంట్ వర్కర్స్ యూనియన్ ఆంధ్ర, కె.ఆర్. రామస్వామి ప్రధాన కార్యదర్శి కోయంబత్తూర్ సిమెంట్ వర్కర్స్ యూనియన్ మద్రాస్ ఎన్. సి. ప్రసాద్ సిమెంట్ వర్కర్స్ యూనియన్ సింద్రీ, ఎస్. లాల్ ప్రధాన కార్యదర్శి ఖులారిసిమెంట్ వర్కర్స్ యూనియన్ బిహార్.

వలు విషయాలపై కార్మికులు మరియు మేనేజిమెంట్ మధ్య రాజీ జరగవలసి ఉన్నది. గత మాసంలో ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఇతర డైరెక్టర్లు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులమధ్య వివిధ అంశాలు ఎలా చర్చించాలో విధానము మరియు ఎజెండా నిర్ధారణచేసుకొన బడినది. ఈ సమావేశంలో వివాదాలోనున ఎంతఇబ్బందికి చేతనములు నిర్ణాయక విధానము, ఉత్పత్తి లోనున కరువుభత్యమును ప్రాథమిక చేతనములో కలుపుట మున్నగునవి చర్చింప బడగలవు.

పారవేయబడిన శిశువు

ఒక సంఘ కార్యకర్త పెంచుకొన్నవైనం

సికింద్రాబాద్, జూలై 9

ఒక శిశువును కని ఎవరో నిన్న ఉదయం వేకువజామున బేగంపేట్‌లో ఒక లెట్రిన్ వద్ద పారవేసి వెళ్ళారు. పోలీసులకు ఈ విషయం తెలియగానే వచ్చి వంచనామా జరిపారు. ఒక సంఘ కార్యకర్త పి. వి. మనోహర్ ఇతను సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేటర్ కూడా ఈ శిశువును పెంచుకొనదలచగా మెజిస్ట్రేట్ అనుమతించారు.

భారతీయ సాంస్కృతిక ప్రతినిధి వర్గం

రష్యా, తూర్పు యూరప్ దేశాలకు

న్యూఢిల్లీ, జూలై 9

రష్యా, చెకోస్లావేకియా, బల్గేరియా, పోలెండు, యుగోస్లావియా, హంగరీ ప్రభుత్వాల ఆహ్వానంపై సంగీత విద్వాంసులు, నర్తకులతో కూడిన భారతీయ సాంస్కృతిక ప్రతినిధివర్గం ఒకటి అయా దేశాలలో 3నెలల పాటు పర్యటించే నిమిత్తం, న్యూఢిల్లీనుండి జూలై 10 వ తేదీన బయలుదేరుతుంది. ఈ ప్రతినిధివర్గానికి విదేశాంగశాఖడిప్యూటీ మంత్రి శ్రీఅనిల్. కె. చందా నాయకత్వం వహిస్తారు. ప్రతినిధి వర్గంలో 31మంది కళాకారులు, 5 గురు ఉద్యోగులు ఉన్నారు.

పక్షవాతములకు
జామ్మా జతేంద్ర
మరాఅసన్ స్పెషలిస్టు
నిజాము
జాపు రోడ్డు తెనాలి ★ బి. బాగ్రటి రోడ్డు ముదాసు-10.

గ్రామవార్తలు

పొగాకు ఉత్పత్తిదార్ల సమావేశం

మునగోడు, జూలై 9

ఈ మధ్య మునగోడు గ్రామంలో గార్ల పాటి మల్లయ్యగారిగృహమందు పొగాకు ఉత్పత్తిదార్లు శ్రీపల్లపోతుల పెద్ద జోజయ్యగారి అధ్యక్షతన సమావేశము అయినారు. యిందులో శ్రీ కె. లక్ష్మీనరస్యయ్య హైదరాబాద్ పొగాకు ఉత్పత్తిదార్లసంఘ ప్రధాన కార్యదర్శిగారు పాల్గొనినారు. వారు పొగాకు పండించుట జరియ సీజన్ పరికారము అ మాలును అమ్మించుట గూర్చి మాట్లాడిరి.

ఈ సమావేశములో ఈ దిగువ కార్యవర్గం ఎన్నుకోబడినది.

అధ్యక్షులు శ్రీయతులుగడగొట్టు రాయన్న, ఉపాధ్యక్షులు కొయిరాజయ్య, కార్యదర్శి పల్లపోతుల బోజన్న, సహాయ కార్యదర్శి గడగొట్టు మేల్కయ్య, కోశాధికారి పల్లపోతుల కర్తయ్య ఇంకా అయిదుగురు సభ్యులు ఎన్నుకోబడిరి.

పాఠశాలా భవన ప్రారంభోత్సవము

వడ్డెకొత్తపల్లి, జూలై 9

నల్లగొండ జిల్లా నూర్యాపేట తాలూకాలో చేరిన మామిడాల గ్రామములో ప్రజలు 400 రూపాయల్నివిరాళమును ప్రోగుచేసి జిల్లా బోర్డునుండి వంద రూపాయలు సహాయముపొంది- నూతన పాఠశాల భవనమును నిర్మించిరి- 4 వ తేదీ ఉదయం 10 గంటలకు విద్యాశాఖ పర్యవేక్షణాధికారి శ్రీ॥ ఎ- రామనరస్యయ్యగారిచే దీనికి ప్రారంభోత్సవము చేయబడినది- ఈ సమావేశమున శ్రీయతులు యం- వెంకట్రామయ్య, కె- యాదగిరి కె- రంగయ్య ప్రభాకరాచారి గారలు విద్యాభివృద్ధిని గురించిఉపన్యసించిరి. తేనీటి విందుతో సమావేశము అంతముచేయబడినది-

---

కమ్యూనిస్టుల దౌర్జన్యము

మహబూబాబాద్, జూలై 9

ఈ మధ్య జరిగిన డోర్నకల్ బోర్డుకమిటీ ఎన్నికల ప్రచారములో పాతబజారునుండా గొప్పఊరేగింపు తీయబడెను ఇది స్టేషన్ రోడ్డుకు వచ్చుచుండగా కమ్యూనిస్టులు మరియు వారిఅనుచరులుకలిసి ఊరేగింపుపై రాళ్ళురువ్వినారు. యీఊరేగింపులోనైటు పట్టుకున్న వ్యక్తికితలపై గాయాలు తగిలి స్పృహతప్పగా వెంటనే ఇతనిని కాంగ్రెసు కార్యాలయమునకు చేర్చిరి. తదుపరికమ్యూనిస్టులు మరియు వారి నాయకునిఅనుయాయులుకలిసి ఒక దుకాణమును లూటీచేసిరి. తర్వాత స్టేషన్‌కు వెళ్ళికొందరిని హింసించిరి. తెల్లవార్లు యీ గుండాలు విచ్చలవిడిగా కాంగ్రెసు కార్యకర్తలపై ఇండ్లపై బడి నానాబాధలు పెట్టిరి.

టెక్నికల్ పరీక్షల ఫలితాలు

హైద్రాబాద్, జూలై 9

ముల్లేపల్లి సెంట్రల్ వృత్తి శాలనుండి ఈ సంవత్సరం దిగువ వివరింప బడిన వృత్తిగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

మోటార్ మెకానిక్కులు

ద్వితీయశ్రేణి:- నంబర్లు 1 2 3 7 8 9 10 11 12 13 14 15 17 19 20 76.

వడ్రంగి

ద్వితీయశ్రేణి:- నంబర్లు 22 23.

కమ్మర

ద్వితీయశ్రేణి:- నం॥ 25.

టిన్‌స్మిథీలు

ద్వితీయశ్రేణి:- నం॥74 75.

ఫిటింగ్

ప్రథమశ్రేణి:- నం॥ 4154 72.

ద్వితీయశ్రేణి:- నం॥ 23 27 31 32 33 34 35 36 37 38 39 40 42 43 53 55 69 71 77 78

టర్నర్లు

ప్రథమ శ్రేణి.- నం॥ 29 57 58 59 65 66 68.

ద్వితీయశ్రేణి:- నం॥ 28 30 56 61 64 67 70.

మేపర్లు

ద్వితీయ శ్రేణి:- నం॥ 60 63.

మిల్‌రైట్

ద్వితీయ శ్రేణి:- నం॥ 62 80

ఎలక్ట్రిషియన్లు

ద్వితీయ శ్రేణి:- నం॥ 44 45 47 49 51 52 79.

లండన్‌లో 21 దేశాల సమావేశం

ఐ.ఎల్.ఓ. ఆధ్వర్యాన భారతదేశానికి ఆహ్వానం

లండన్, జూలై 7

లండన్‌లో సెప్టెంబరుమాసంలో సాంకేతిక మారిటైమ్ సమావేశానికి ఇండియా ఆహ్వానింపబడింది. అంతర్జాతీయ కార్మిక సంఘం తరఫున ఇండియాకు ఆహ్వానంవచ్చింది. ఈ సంఘం తరఫున మొత్తం 21 దేశాలు ఆహ్వానింపబడినవి.

ఐ-యల్-ఓ- ఆధ్వర్యంలో సమావేశం కానున్న 41 వ మారిటైమ్ సమావేశానికి వ్రాతపూర్వక రిపోర్టులు సిద్ధపరుచబడనున్నవి. ఈ ప్రారంభక సమావేశం 1956అక్టోబర్ 2వ తేదీన అంతంకానున్నది.

ప్రారంభక సమావేశం ఎజండాలో దిగువవివరించబడిన అంశాలు కలవు.

1- వేతనములు, పనిచేయు సమయాల విషయాన్ని గూర్చి సాధారణ పునఃపరిశీలన.

2- సముద్రయానం చేయుటకు కలుగుసౌకర్యాల పర్యవేక్షణ-

3- సాంఘికభద్రత విషయంలో పరిశీలన.

4- ఓడలలోగల వైద్యసౌకర్యాల పరిశీలన.

5- నస్సెందు చేయబడిన ఉద్యోగుల పరిశీలన.

6- అంతర్జాతీయ పరిజ్ఞానార్థం వ్రాతప్రతుల ప్రారంభం.

భారతప్రభుత్వం స్థానిక సంఘాలను సంప్రతించినతదుపరి ఒకసంఘమును నియమించి లండన్‌కు పంపగలదు.

మానసిక వ్యాధిగ్రస్తులైన నిర్వాసితులు

న్యూఢిల్లీ, జూలై 9

మానసిక వ్యాధితో బాధపడే నిర్వాసితులకు ఆ వ్యాధి చికిత్సకయ్యే ఖర్చులకుగాను వారికి నగదు రూపంలో పరిహారం చెల్లించడానికి ప్రాధాన్యం చూపబడుతుందని కేంద్ర పునరావాస కల్పన మంత్రిత్వశాఖ గత మార్చి నెలలో ప్రకటించింది- నిర్వాసితుల భార్య, భర్త, తమపై ఆధారపడే తండ్రి, బిడ్డ, కొడుకు, అవివాహితులైన కుమార్తె మున్నగువీరి విషయంలో కూడా (వ్యక్తి మానసిక వ్యాధితో బాధపడ ఉంటే) పై నిర్ణయం వర్తిస్తుందని నేడు అధికార రీత్యా ప్రకటించబడింది.

బావిలోపడి ఆత్మహత్య

సికింద్రాబాద్, జూలై 9

బదిరి బెల్లయ్య అను 65 సంవత్సరాల వ్యక్తి మన స్తిమితం సరిగాలేని పరిస్థితిలో నిన్న హైదర్‌బస్తీలోని సత్యనారాయణ దేవాలయంలోగల బావియందుదూకి ఆత్మహత్య చేసుకొన్నాడు. (ఎ-ఎన్-ఎస్)

చిక్కడపల్లిలో శ్రీ పేరి సుబ్బారావుగారి సంగీతకచ్చేరి

హైద్రాబాద్, జూలై 9

సోషియో కల్చరల్ ఎసోసియేషన్ ఆధ్వర్యమున శ్రీ టి- సరసింహులుగారి గృహంలో నిన్న సంగీత సుధానిధి శ్రీ పేరి సుబ్బారావుగారి సంగీతకచ్చేరి జరిగింది-

శ్రీ పప్పు సోమేశ్వరరావుగారు వీణ, మృదంగమును శ్రీ వెంకట్రావు శర్మగారు వాయించిరి- కళాకారుల నైపుణ్యాన్ని అభినందిస్తూ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎం రామప్ప, కార్యదర్శి శ్రీ గంటి లక్ష్మీనారాయణ, శ్రీ వారణాసి బలరామయ్య గారలు ప్రసంగించారు- మంగళగీతంతో సభ ముగిసింది- (స్వ-వి)

ఆంధ్ర- మద్రాసు సరిహద్దు సమస్యలు

తత్క్షణమే కమిషన్ నియామకానికై మద్రాసు అభ్యర్థన

మద్రాసు, జూలై 9

ఆంధ్ర- మద్రాసు ప్రభుత్వాల మధ్యగల సరిహద్దుసమస్యల వివాదాలను పరిష్కరించేందుకు తత్క్షణమే సరిహద్దుకమిషన్‌ను వేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నట్లు నేడు మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

సరిహద్దుసమస్య లేర్పడినప్రాంతాలుఇవి: చిత్తూరు, నెల్లూరుజిల్లాలు (ఆంధ్ర); సేలం, కొంగల్పట్టు, ఉత్తరార్కాటుజిల్లాలు (మద్రాసు)

ఇటీవల ఆంధ్ర ప్రభుత్వం మద్రాసుప్రభుత్వానికో లేఖవ్రాస్తూ సరిహద్దుసమస్యలపై యిప్పుడు నేరుగా చర్చలుజరగడం అభిలషణీయంకాదనీ రాష్ట్రాల పునర్విభజనాలనందర్భంగా ఇటువంటిసమస్యలే అనేక చోట్లవిర్పడగలవు కాబట్టి వీటన్నింటి విషయంలో కేంద్రప్రభుత్వమే ఒకపరిష్కారాన్ని చూపించాలిగనుక యీ ఆంధ్ర- మద్రాసు సరిహద్దుసమస్యలకు తత్క్షణాపక్షపాత లేదనీఅభిప్రాయం వెల్లడించిఉంది.

ఈసరిహద్దు సమస్యలపైమే నెలలో ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించిఉన్నారు కూడా.

[యు-పి-ఐ]

శ్రీ నెరోడోమ్‌కు బుద్ధవిగ్రహ బహూకరణ

నిస్పక్షపాతంగా రష్యాప్రభుత్వం కంబోడియాకు సహాయం చేస్తున్నందుకు కృతజ్ఞతలు

మాస్కో, జూలై 9

కాంబోడియా మాజీ ప్రధాన మంత్రి శ్రీ నొరోడోమ్ సిహనూక్ తూర్పుకమ్యూనిస్టుకూటమందు ఇక్కడ ప్రసంగిస్తూ సోవియట్ ప్రభుత్వం నిస్పక్షపాతంగా కాంబోడియాకు సహాయంచేయడానికి సంకల్పించడం ముదావహమైన విషయమని ఉద్ఘాటించారు- శ్రీ నొరోడోమ్ ఇంకా ఇలాఅన్నారు-

సోవియటుప్రభుత్వం కాంబోడియాకు చేయనున్న సహాయం కాంబోడియా ఆధునిక వైజ్ఞానిక పరిశ్రమాభివృద్ధిగా వినియోగించుకొనుటలో ఎంతో సహకరిస్తుంది.

శ్రీ నొరోడోమ్‌కు వీడ్కోలు ఇచ్చుటకు విమానాశ్రయంలో సోవియటుప్రధాని, శ్రీ నికొలాయి బుల్గానిన్, విదేశాంగమంత్రి, శ్రీ డిమిత్రిషెపిలోవ్, తదితర దౌత్య ప్రతినిధులు హాజరయ్యారు- శ్రీ నొరోడోమ్‌కు వీడ్కోలు సందర్భంలో బుద్ధునివిగ్రహంబహూకరింపబడింది.

దుండగుల హత్యాకాండ

ఆల్జీరియాలో ఎనమండుగురు అమాయకపౌరుల మరణం

ఆల్జీర్స్, జూలై 9

కాన్‌స్టాంటైన్‌లో నిన్న మొన్న దుండగులు హింసాత్మక చర్యలనవలంబించి నగరంలో నానాబీభత్సం చేశారు.

తత్కారణంగా నగరంలో ఒక యూరోపియన్ పోలీసు ఉద్యోగి భార్య తీవ్రంగా గాయపడింది. ఒకముస్లిమ్‌యువతి కాల్చి చంపివేయబడింది- ఒక ముస్లిమ్‌టాక్సీ డ్రైవరు తీవ్రంగా రివాల్వర్ చే గాయపడ్డాడు. సైనిక పెట్రోల్ సందర్భంలో రెండు ముస్లిమ్‌శవాలు లభ్యమైనాయి- ఫ్రెంచ్ సైనికాధికారిని వెంటాడునమయంలో ఒక దుండగీడు కాల్చివేయ బడ్డాడు- ఈ బెఫూకునమీపంలో ఇద్దరుముస్లిమ్‌లు నిన్నరాత్రి కాల్చివేయ బడినారు- ఫ్రెంచ్ క్యాథలిక్ యంగ్ ఆర్.పి- జాతీయసంఘం నిన్న సమావేశమై అల్జీరియాలో ఆర్థిక, సాంఘిక సంస్కరణలను ప్రవేశపెట్టి సామ్యవాదవిధానాన్ని సమాజంలో ప్రవేశింపజేయాలని తీర్మానించింది- నేడు అల్జీరియాలో చెలరేగిన క్లిష్టపరిస్థితులు, ప్రస్తుతం అల్జీరియాలోఉన్న ఉచ్చనీచములు నశుసిపోయినట్లయితే రూపుమాయగలవని యం.ఆర్.పి- జాతీయ సంఘం అభిప్రాయపడింది- అల్జీరియాలోగల ముస్లిమ్‌జనాభాకు తగిన ప్రాముఖ్యమునుఇచ్చి వారికిజనాభా ప్రకారం అధికారపదవులు సమర్పించవలసిందని తీర్మానించబడింది.

హైద్రాబాద్ లీగల్ ఎయిడ్ సొసైటీ శాఖ

సికింద్రాబాద్, జూలై 9

హైద్రాబాద్ లీగల్ ఎయిడ్ సొసైటీ సికింద్రాబాద్ (చిత్రాలకీషకు ఎదురుగా వున్నది-) వేసవి శాలము సెలవుల తర్వాత పని ప్రారంభించినది. నిరుపేదలకు ఉచితముగా సివిల్, క్రిమినల్ కేసులలోను, మరితరవాటిలోనుసహాయము సంగబడునని కార్యదర్శి తెలుపుతున్నారు-

---

శ్రీమాలి ప్రసంగం

(మొదటి పేజి తరువాయి)

సంక్షేమకేంద్రాల సందర్శన

శ్రీ మాలి నేడు యిక్కడికివచ్చి హైదరాబాదు జిల్లాలోని మూడు సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులను సందర్శించారు, ఆయన వెంట సాంఘిక సంక్షేమబోర్డు రాష్ట్ర సలహా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి విమలాబాయి మేలోత్రా, సలహా సంఘ సభ్యురాలు డిప్యూటి విద్యామంత్రిణి శ్రీమతి సంగం లక్ష్మీ బాయిగార్లు ఉన్నారు.

ఆయన రాజేంతపూర్, ఉప్పల్, నాచారంలలోని కేంద్రాలను చూసి అక్కడి గ్రామస్థుల సమావేశాలలో ప్రసంగించారు.

ఉప్పల్‌లో శ్రీమాలి కొన్నాళ్ళక్రితం కేంద్రాధికారి మంత్రి దేశముఖ్ చే శంకుస్థాపన కావింప బడి నిర్మితమయిన సంక్షేమ ప్రాజెక్టు కేంద్రోద్భవనానికి ప్రారంభోత్సవము జరిపారు. బాలవాడీల్లో పిల్లలకు సరైన శిక్షణ గరపబడాలనీ అనలునకు సరైన శిక్షణ కార్యక్రమం ఉన్నపాలనుండి ప్రారంభం కావాలనీ శ్రీమాలీ యీ సందర్భంలో అన్నారు. సాచారంలోమాట్లాడుతూ ఆయన తాను తెలుగులో మాట్లాడజాలనందుకు సిగ్గిల్లుతున్నానని ఉత్తరాది ప్రజలు దక్షిణదేశ భాషను దక్షిణాదిప్రజలు ఉత్తరదేశ భాషను నేర్వవలసిందే నన్నారు. పరస్పరావగాహనకు అనేకత్వంలోంచి పొడమే ఏకత్వానికి ప్రధాన సాధనం భాష అంటూ శ్రీమాలి రాష్ట్రభాష హిందీని ప్రజలు యిక్కడ అర్థం చేసుకొనగలరని తెలుసుకొని హర్షం వెల్లడించారు. శ్రీ మాలి హిందీ ఉపన్యాసాన్ని శ్రీమతిలక్ష్మీబాయిగారు తెలుగులోకి అనువదించారు. రెండు కేంద్రాలలోను శ్రీమాలి పాఠశాలలను తిలకించారు.

(ఎ- ఎన్- ఎస్-)

పాకిస్థాన్ కొత్తపార్టీ స్థాపనకై మహమ్మదలీ దేశపర్యటన

(మొదటిపేజి తరువాయి)

దేశమంతా పర్యటిస్తాడట.

లండన్‌లో ఒక పాకిస్థానీ విలేఖరితో మాట్లాడుతూ మహ్మదలీ దేశంలో నిజాయితీ నిస్వార్థంగల రాజకీయ నేతలు కరవయ్యారన్నాడు.

పాకిస్థాన్‌కు దేశవ్యాప్త ప్రాతిపదికపై ఒక కొత్తపార్టీ అవసరమనీ దాని సిద్ధాంతం తన పాకిస్థాన్‌పర్యటన ఫలితంమీద ఆధారపడి ఉంటుందనీ అతడు తెలిపాడు.

మక్కా యాత్రచేసుకొని మహ్మదలీ జూలై 18న కరాచీచేరుకుంటాడు.

లీగ్‌పట్ల మహ్మదలీ స్పష్టమయిన అభిప్రాయం మేమిటో తెలుపాలనీ కేంద్రలీగ్ ప్రతిపక్షంగా వ్యవహరించాలనీ కోరుతూ తూర్పుపాకిస్థాన్ ముస్లింలీగ్ కావించిన తీర్మానానికి పై అంశాలు జవాబువంటివని అభిజ్ఞులు భావిస్తున్నారు.

దేశములో రాజకీయ పరిస్థితిని సమీక్షించేందుకు ముస్లింలీగ్ కార్యవర్గం కరాచీలో యీనెల మూడో వారములో సమావేశం కాగలదట.

——(యు. పి-ఐ-)

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం, సిద్ధంబర్ బజార్ టెలిఫోన్ నం. 4890.

హైద్రాబాద్, జూలై 9

బంగారం		98-12-0
అశోకచక్ర		99-4-0
నవరత్న		67-0-0
కండి	100 తు॥	170-0-0
డాలర్	తు 1॥	1-11-6

శాంటోరిన్ దీవిలో భూకంపం

50 మంది మృతి, అగ్నిపర్వతం పేలుడు కూడా

ఏథన్స్, జూలై 9

ఈ గ్రీకుసీలోని గ్రీక్ సైక్లేడ్స్ వర్గపు దీవులలోని అగ్నిపర్వతపు దీవి శాంటోరిన్‌లో నేడు భూకంపంవల్ల 50 మంది చనిపోయారు- అనేకులింకా మృతుల జాబితాలోకి ఎక్కలేదనే భావిస్తున్నారు- ఒక హెలికాప్టర్, గ్రీక్ యుద్ధనౌక ప్రజల సంరక్షణార్థం పంపబడ్డాయి.

శాంటోరిన్ దీవిలోని అగ్నిపర్వతంకూడా బ్రద్దలై యీ భూకంపం కాకిడిని ఉద్ధృతం కావించిందట. దాదాపు వెయ్యిగృహాలు, నాశనమయ్యాయి. పదివేలమంది నిరాశ్రయులయ్యారు.

దాదాపు నేటి భూకంపం అరగంటపాటు దీవిని దద్దరిల్లజేసిందట.

నేటి యీ భూకంపం యిప్పుడు ఉత్పత్తిచేయబడుతున్న అణుబాంబులవంటివి వదిలేలు ప్రయోగిస్తే ఎంతో అంతటితో సమానమని రోంలోని ఇటాలియన్ నేషనల్ జాగ్రాఫికల్ ఇన్‌స్టిట్యూట్ అబ్జర్వేటరీ నిపుణులు ప్రకటించారు.

ఏడాదిలో కాశ్మీర్ సమస్యా పరిష్కారం?

బొంబాయి జ్యోతిష్కుని వివరణ

బొంబాయి, జూలై 9

మరో ఏడాదివరకు రాష్ట్రాల పునర్విభజనకు సంబంధించిన వ్యవహారాలపట్ల విర్పడిన భేదాభిప్రాయాలు యిప్పటివలె తీవ్రంగానే కొనసాగుతాయి గాని ఫలితంమాత్రం ఏమీ ఉండదని ఒక బొంబాయి జ్యోతిష్కుడు గుణవంత మొహతా జోస్యం చెప్పారు.

ఆయన చెప్పిన ఇతర జ్యోతిషాంశాలు ఇవి:

(1) ఈ మారు కూడా అమెరికా అధ్యక్షుడుగా ఐసెన్‌హోవరే ఎన్నికవుతాడు. (2) భారత జాతీయ కాంగ్రెస్ మరో 20 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా అధికారంలో ఉంటుంది. (3) ఒక ఏడాదిలోగా కాశ్మీరు సమస్యను కృష్ణమీనన్, నెహ్రూలు కలిసి శాంతియుతంగా పరిష్కరించగలుగుతారు, శ్రీ మీనన్ [illegible] శాంగ శాఖామంత్రి అవుతారు. (4) దక్షిణ అమెరికా, తూర్పాఫ్రికాలు ప్రపంచ రాజకీయాలలో వచ్చే రెండేళ్ళలో దెబ్బతింటాయి- (5) ఇండియా-అమెరికాల సంబంధాలు మరోసారి సంవత్సరాలలో ఇతోధిక మహోన్నతి పూర్వకంగా మారుతాయి- (యు-పి-ఐ

దేశైక్యతకోసం హిందీ నేర్వండి

యువకులకు డా॥ కేస్కార్ విజ్ఞప్తి

బొంబాయి, జూలై 9

దేశసమైక్యత సాధింపబడే నిమిత్తం దేశస్థులంతా ఒకభాష మాట్లాడాల్సిన అవసరముంది కాబట్టి ఎల్లరూ హిందీ నేర్వవలసిందిగా యువసామ్రాజ్య కేంద్రసమాచారమంత్రి శ్రీ బి. వి. కేస్కార్ భారతీయ విద్యాభవన్‌లో బొంబాయి హిందీ విద్యాపీఠం స్నాతకోపన్యాసమిస్తూ విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌నుండి కన్యాకుమారివరకు రాష్ట్రభాషను తెలిసిఉంటే తప్ప జాతినిర్మాణ కార్యక్రమం ఫలప్రదం కాదని ఆయన అన్నారు.

హిందీ రాష్ట్రభాషగా నిర్ణయించబడింది. నిర్ణయించడం ఒక ఎత్తు. అదులు జరుపడం మరో ఎత్తు. ప్రజలంతా కటిబద్ధులై హిందీనేర్చితే అది రాష్ట్రభాషగా రూపొందడం కరినం కాదనలదని ఆయన పేర్కొన్నారు.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

బుధవారం, జూలై 11

ఉ॥ 6-50,సుప్రభాత్ (రి), 7-00 క-వా, 7-15 కార్యక్రమ వివరణ జయలక్ష్మి సంతానం సాకేతనగర నాథ-హరికాంభోజి (రూపకం) మైసూరు సదాశివరావు ఎటునమ్మినా సావేరి (ఆది) పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ జలంధర-వరాళి (రూపకం) ముత్తయభాగవతర్ 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 జీనత్ బేగమ్: ఖయాల్ కాన్పురి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వాద్యబృందం (రి), 12-50 మ-వా, 1-00 పీగం అక్తార్ (రి), 1-10 సాహితీ సంపద (రి), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

2-45 పాఠశాలల కార్యక్రమము 4-45 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 వి: ఇందిరాదేవి: గీతావళి 5 40 స్థానిక ప్రకటనలు 5-45 కర్ణాటకసంగీతం 6-00 కన్నడ మున కార్యక్రమము 6-30 గ్రామసీమ వార్తలు, ఆరోగ్యాలు జరాదుధరలు, వాతావరణము జానపద గేయం (రి), గ్రామాభ్యుదయము: ములుగు సమాజాభివృద్ధిశాఖ గ్రామసేవకులతో పరిచయ ప్రసంగము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ పరీక్షిత్తు జన్మం (భాగవతము) పురాణము సంస్కృత నాటకమున హాస్యరసము 7-30 కాళిదాసుని శాకుంతలము ప్రసంగము (హిందీ) 7-45 శ్రీదారంగ సమీక్ష 7-55 సుగమ సంగీత్ (రి), 8-00 ఆకాశవాణి వార్తలు 8-30 జాతీయ కార్యక్రమం ఢిల్లీ నుండి రిలే 8-50 వి: ఇందిరాదేవి: గీతావళి 9-00 ఆం-వా, 9-35 ఉ-వా 9-30 జయలక్ష్మి సంతానం సాహితీ, జనరంజని (ఆది) రామస్వామి శివన్ శ్రీ వెంకటేశం-తోడి (రూపకం) రామనాథపురం శ్రీనివాస అయ్యంగార్ వరలాడి-బేహాగ (రూపకం) జావళి 10-00 విజయ్ సర్వేకర్ హిందూస్థానీ సంగీతం (బొంబాయి నుండి రిలే) 10-30 ప్రసార సమాప్తి.

గోలకొండ పత్రిక

చందా వివరములు

(